RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:47 FRIDAY,JULY 17,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :49 శుక్రవారం, జూలై 17, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశారు..

## సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తాం..

## నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారు..



తెలంగాణ పత్రిక :కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలి ఒదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజె క్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు మిగతా2లో

# గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

సీతమ్మసాగర్-- సీతారామ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను పుష్కలంగా అందిస్తాం. 2



# గోల్కొండలో ఘనంగా ఆషాఢ బోనాలు..



-అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ

-ఉత్సవాల్లో పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

-భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన వేలాదిమంది భక్తులు

తెలంగాణ పత్రిక :తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల జాతర హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ మిగతా2లో

# శ్రీజగన్నాథ రథయాత్ర ప్రారంభమైన తరుణంలో ఒడిస్సాలోని పూరీలో తొక్కిసలాట లాంటి పరిస్థితి నెలకొంది..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: పూరీలో జరుగుతున్న రథయాత్రలో భక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో గ్రాండ్ రోడ్ వద్ద తొక్కిసలాట లాంటి పరిస్థితి నెలకొంది. ఈ సమయంలో దాదాపు 120 మంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడ్డారు. ప్రత్యేక సహాయ యూనిట్ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అస్వస్థతకు గురైన భక్తులను చికిత్స నిమిత్తం పూరీ మెడికల్ ఆసుపత్రికి తరలించాయి. మొత్తం 120 మంది భక్తులు ఆసుపత్రిలో చేరినట్లు తెలుస్తోంది. మిగతా2లో

# వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తాం

వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్‌నినోపై రాష్ట్ర తొలి శాస్త్రీయ కంటింజెన్సీ ప్లాన్ విడుదల చేస్తామని తెలిపారు.



హైదరాబాద్, జులై 16 : సచివాలయంలో ఈ ప్రణాళికను విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఆయా మండలాలు, జిల్లాల వారీగా వర్షపాతం లోటు వివరాలు అందజేయాలని అధికారులకు సూచించారు. రెండు నెలల వాతావరణ అంచనాల ఆధారంగా కార్యాచరణ రూపొంది స్తామని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు. 2లో



# ఓట్లు వేయలేదనే కక్షతోనే సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేశారు

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఆదరించలేదని బీఆర్ఎస్ కక్షగట్టిందన్న పొంగులేటి
- సీతారామ ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపాటు
- అబద్ధాలు చెబుతూ కాలం గడుపుతున్నారని ఆగ్రహం

తెలంగాణ పత్రిక: ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎప్పుడూ సరిగా ఆదరించడం లేదనే కక్షతోనే... ఆ జిల్లాకు అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టుతో పాటు పలు నీటి పారుదల ప్రాజెక్టులను 2లో



# భారత రైల్వేలో నవశకం..

- మొట్టమొదటి హైడ్రోజన్ రైలును శుక్రవారం ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- హర్యానాలోని జింద్-సోనిపట్ మార్గంలో పైలట్ ప్రాజెక్టుగా సేవలు
- చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో దేశీయంగా ఈ రైలు అభివృద్ధి

తెలంగాణ పత్రిక: భారతీయ రైల్వే చరిత్రలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్టమొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై 17న ప్రారంభించనున్నా రు. హర్యానాలోని మిగతా12లో

# భారతీయ విద్యార్థులకు బిగ్ షాక్

## అమెరికా వీసా నిబంధనల్లో భారీ మార్పులు..!

అమెరికాలో చదువుతున్న భారతీయులతో సహా లక్షలాది మంది అంతర్జాతీయ విద్యార్థులపై ప్రభావం చూపే కీలక వలస నిబంధనను అమెరికా ప్రభుత్వం సిద్ధం చేసింది.

# న్యూజిలాండ్‌లో భూకంపం... 2



# తెలంగాణ ఎనర్జీ స్టోరేజ్ హబ్‌గా ఎదుగుతోంది


హైదరాబాద్, జులై 16 : తెలంగాణలో ఎనర్జీ స్టోరేజ్ హబ్‌గా మార్చేందుకు కేసీఆర్ హయాంలో చేసిన తమ ప్రయత్నాలు ఫలించడం చూసి చాలా సంతోషంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు.మహబూబ్‌నగర్‌లోని గిగా కారిడార్‌లో అమరరాజా సంస్థ 'కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్' ను ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇది మహబూబ్‌నగర్‌లో ఆ మిగతా2లో

# పార్లమెంట్ సమావేశాలకు రంగం సిద్ధం



## కీలక బిల్లులతో కేంద్రం అజెండా

ధర్మఘంట : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం మిగతా2లో



# పసిపిల్లలపై మతపరమైన రుద్దుళ్లా..

## సైదాబాద్ స్కూల్ నిర్వాకంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫైర్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హోంవర్క్ పేరుతో క్లాస్-2 హిందూ విద్యార్థి చేత కల్మా చదివించేందుకు ప్రయత్నించిన ఉదంతం హైదరాబాద్‌లో తీవ్ర వివాదాస్పదంగా మారింది. మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# న్యూజిలాండ్‌లో భూకంపం...

న్యూజిలాండ్‌లో భూకంపం సంభవించింది. దేశంలోని దక్షిణ దీవిలో గురువారం 6.3 తీవ్రతతో భూమి కంపించడంతో అధికారులు వెంటనే సునామీ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పశ్చిమ తీర ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.వివరాల్లోకి వెళితే, ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఫియోర్డ్‌ల్యాండ్ రీజియన్‌లోని టె అనౌకు 40 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భూకంపం కారణంగా మిల్ఫోర్డ్ సౌండ్ నుంచి ప్యూసెగుర్ పాయింట్ వరకు ఉన్న దక్షిణ దీవి పశ్చిమ తీరానికి సునామీ హెచ్చరికలు జారీ చేశారు. సముద్రపు అలలు తీరప్రాంతాల్లోకి చొచ్చుకువచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు తక్షణమే ఎత్తైన ప్రదేశాలకు లేదా లోతట్టు ప్రాంతాల నుంచి దూరంగా వెళ్లాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నడిచి, పరిగెత్తి లేదా సైకిళ్లపై సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఆస్ట్రేలియన్, పసిఫిక్ టెక్టానిక్ ప్లేట్ల సరిహద్దులో న్యూజిలాండ్ ఉండటంతో ఇక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. 2011లో సంభవించిన క్రైస్ట్‌చర్చ్ భూకంపం 185 మందిని బలిగొన్న విషయం తెలిసిందే. తాజా భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ప్రధాన ఆస్తి నష్టం గానీ జరిగినట్లు ఇంకా సమాచారం అందలేదని, పరిస్థితిని సమీక్షిస్తున్నామని జాతీయ అత్యవసర నిర్వహణ ఏజెన్సీ (ఎన్ఈఎంఏ) అధికారులు తెలిపారు.

## తెలంగాణ ఎనర్జీ స్టోరేజ్ హబ్‌గా ఎదుగుతోంది

వచ్చే ఏడాది ఆ కంపెనీ గిగాఫ్యాక్టరీలో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభం కావడానికి ముందే, ప్రొడక్ట్, ప్రాసెస్ క్వాలిఫికేషన్‌కు ఈ సదుపాయం వీలు కల్పిస్తుందని చెప్పుకొచ్చారు. తద్వారా బ్యాటరీ ఆర్ అండ్ డీ (పరిశోధన), కమర్షియల్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు మధ్య ఇది ఒక వారధిలా నిలుస్తుందని వివరించారు. ఇది అధునాతన ఎనర్జీ స్టోరేజ్ తయారీ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## పార్లమెంట్ సమావేశాలకు రంగం సిద్ధం..

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచేందుకు చట్ట సవరణ చేయనుంది. గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టంలో కీలక సవరణలు చేపట్టనుంది. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లుపై ఈ సమావేశాల్లో చర్చించి.. ఆమోదం తెలపనుంది.ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉన్న 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు'పై తుది నిర్ణయం తీసుకోనుంది. జనన, మరణాల ఆలస్యం రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయనుంది. జాతీయ గౌరవానికి భంగం కలిగించడాన్ని నిరోధించే చట్టానికి మరికొన్ని సవరణలు చేయనుంది. మీవీజు రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆలస్యపు చెల్లింపుల పరిష్కారం కోసం సరికొత్త బిల్లులను ఈ సమావేశాల్లో తీసుకురానుంది.రాష్ట్రాలు సొంతంగా మీవీజు ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్ట సవరణ చేయనుంది. 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు నిధుల వ్యయంపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించనుంది. ఆగస్ట్ 13వ తేదీతో ఈ వర్షాకాల సమావేశాలు ముగుస్తాయి.

## శ్రీజగన్నాథ రథయాత్ర ప్రారంభమైన తరుణంలో ఒడిస్సాలోని పూరీలో తొక్కిసలాట లాంటి పరిస్థితి నెలకొంది..

పూరీలో జరుగుతున్న రథయాత్రలో భక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో గ్రాండ్ రోడ్ వద్ద తొక్కిసలాట లాంటి పరిస్థితి నెలకొంది. ఈ సమయంలో దాదాపు 120 మంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడ్డారు. ప్రత్యేక సహాయ యూనిట్‌–చా=ఖ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అస్వస్థతకు గురైన భక్తులను చికిత్స నిమిత్తం పూరీ మెడికల్ ఆసుపత్రికి తరలించాయి. మొత్తం 120 మంది భక్తులు ఆసుపత్రిలో చేరినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఒకరు మృతి చెంది ఉండవచ్చని స్థానికులను ఉటంకిస్తూ కొన్ని మీడియా సంస్థలు ప్రసారం చేశాయి. కానీ అధికారికంగా ఎలాంటి ధ్రువీకరణ రాలేదు. పరిస్థితిని తాము నిశితంగా గమనిస్తున్నామని... ఉత్సవానికి హాజరవుతున్న యాత్రికుల భద్రతను పర్యవేక్షించేందుకు అత్యవసర ప్రతిస్పందన చర్యలను ముమ్మరం చేశామని అధికారులు వెల్లడించారు.

## పసిపిల్లలపై మతపరమైన రుద్దుళ్లా.. సైదాబాద్ స్కూల్ నిర్వాకంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫైర్..

హోంవర్క్ పేరుతో క్లాస్–2 హిందూ విద్యార్థి చేత కల్మా చదివించేందుకు ప్రయత్నించిన ఉదంతం హైదరాబాద్‌లో తీవ్ర వివాదాస్పదంగా మారింది. స్కూల్ నిర్వాకంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అమాయక చిన్నారుల మనసుల్లో మతపరమైన ఆలోచనలను జొప్పించేందుకు జరుగుతున్న బహిరంగ కుట్ర ఇదని ఆయన ఆరోపించారు.హైదరాబాద్ సైదాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చోటుచేసుకున్న ఉదంతం తీవ్ర వివాదాస్పదంగా మారింది. రెండో తరగతి చదువుతున్న ఒక హిందూ విద్యార్థికి హోంవర్క్‌లో భాగంగా మతపరమైన ప్రార్థనలు కల్మా, సూరా అల్ ఫాతిహా రాయాలని, చదవాలని పాఠశాల యాజమాన్యం ఒత్తిడి తెచ్చిందనే వ్యవహారంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ ఘటనపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వ నీచ రాజకీయాల వల్లే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటు విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. "సైదాబాద్‌లోని ఒక ప్రైవేట్ స్కూల్‌లో క్లాస్ 2 హిందూ విద్యార్థిని హోంవర్క్ పేరుతో కల్మా, సూరా అల్ ఫాతిహాలను చదవాలని, రాయాలని బలవంతం చేయడం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇది పసిపిల్లల మనసుల్లో మతపరమైన ఆలోచనలను జొప్పించేందుకు జరుగుతున్న బహిరంగ ప్రయత్నం" అని ఆయన ఆరోపించారురాజకీయాల ఫలితమే: సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు ఈ వివాదానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న విషపూరిత రాజకీయాల ఫలితం కాదా ఇది?" అని ఆయన ప్రశ్నించారు. అమాయక విద్యార్థులపై ఇటువంటి మతపరమైన రుద్దుళ్లను సహించేది లేదని స్పష్టం చేశారుకఠిన చర్యలకు డిమాండ్ పాఠశాల యాజమాన్యం నిర్వాకంపై విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం సీరియస్‌గా తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. చిన్నారుల భవిష్యత్తుతో ఆడుకుంటూ, మతపరమైన విద్వేషాలకు కారణమవుతున్న బాధ్యులపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం నగరంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశారు..

కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం తెలంగాణకు ఎంత నష్టం చేసిందో స్పష్టంగా కనపడుతోందని అన్నారు.

**సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తాం..**

సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను తప్పకుండా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిస్తామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సీతారామసాగర్‌కు కనీసం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీతారామసాగర్ బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని అన్నారు. కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశామని చెప్పారు. మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని విమర్శించారు. డీపీఆర్‌లో ఉన్న ఫౌండేషన్‌ను మార్చి మరో పద్ధతిలో నిర్మించారని తెలిపారు.

**నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారు..**

సుందిళ్ల ప్రతిపాదిత స్థలంలో కాకుండా మరో చోట నిర్మించారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రైతుల నుంచి తాము వరి కొనుగోళ్లు చేసి నేరుగా అకౌంట్‌లో డబ్బులు వేశామని వెల్లడించారు. మూడు బ్యారేజీలు టెస్ట్ నడుస్తోందని.. లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్ట్ కూడా సరిగా ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌దే అని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఉద్ఘాటించారు. రాష్ట్రపాలన మొత్తం ఈ జిల్లా నుంచే కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీటిని సాధ్యమైనంత మేర పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో గ్రావిటీ ద్వారా, అవసరమైన చోట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని తరలించేలా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో రాజీవ్ సాగర్ ప్రాజెక్టు రూ.1,640 కోట్లతో రెండు లక్షల ఎకరాలకు, ఇందిరా సాగర్ ప్రాజెక్టు రూ.1,680 కోట్లతో మరో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించబడినట్లు తెలిపారు. మొత్తం సుమారు రూ.3,500 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రణాళిక రూపొందించబడిందన్నారు. రాష్ట్ర విభజనకు ముందు ఈ రెండు ప్రాజెక్టులపై సుమారు రూ.2,000 కోట్ల వరకు వ్యయం జరిగిందని, మిగిలిన పనులకు సుమారు రూ.1,505 కోట్లు అవసరమయ్యే పరిస్థితి ఉండేదన్నారు. అనంతర కాలంలో ప్రాజెక్టు పునఃరూపకల్పనతో అంచనా వ్యయం సుమారు రూ.24 వేల కోట్లకు పెరిగిందని, ఇప్పటికే రూ.7,500--8,000 కోట్ల వరకు వ్యయం జరిగినట్లు వివరించారు. ప్రస్తుతం భారీ ప్రజాధనం ఇప్పటికే వ్యయమైనందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీతమ్మసాగర్, సీతారామ, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థలను సమన్వయం చేసి గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నెలా పనుల పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన నిధులు విడుదల చేసి ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు .

# భారతీయ విద్యార్థులకు బిగ్ షాక్.. అమెరికా వీసా నిబంధనల్లో భారీ మార్పులు..!

అమెరికాలో చదువుతున్న భారతీయులతో సహా లక్షలాది మంది అంతర్జాతీయ విద్యార్థులపై ప్రభావం చూపే కీలక వలస నిబంధనను అమెరికా ప్రభుత్వం సిద్ధం చేసింది. దశాబ్దాలుగా అమల్లో ఉన్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' విధానానికి ముగింపు పలికి, విద్యార్థులకు నిర్దిష్ట కాలపరిమితితో అమెరికాలో ఉండే విధానాన్ని తీసుకురావాలని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (ఙనూ) నిర్ణయించింది. అమెరికాలో చదువుతున్న భారతీయులతో సహా లక్షలాది మంది అంతర్జాతీయ విద్యార్థులపై ప్రభావం చూపే కీలక వలస నిబంధనను అమెరికా ప్రభుత్వం సిద్ధం చేసింది. దశాబ్దాలుగా అమల్లో ఉన్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' విధానానికి ముగింపు పలికి, విద్యార్థులకు నిర్దిష్ట కాలపరిమితితో అమెరికాలో ఉండే విధానాన్ని తీసుకురావాలని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (ఙనూ) నిర్ణయించింది. ప్రస్తుతం ఖీ–1 వీసాలపై ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు తమ కోర్సు పూర్తయ్యే వరకు, వీసా నిబంధనలు పాటిస్తూ అమెరికాలో ఉండే అవకాశం ఉంది. దీనినే 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్'గా పిలుస్తారు. అయితే కొత్త నిబంధన ప్రకారం, ఖీ–1 విద్యార్థులకు సాధారణంగా నాలుగేళ్ల వరకు మాత్రమే అమెరికాలో ఉండేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఆ గడువులోగా కోర్సు పూర్తికాకపోతే, విద్యార్థులు అదనపు సమయం కోసం ఙనూ వద్ద ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కొత్త విధానం కేవలం ఖీ–1 విద్యార్థులకే కాకుండా, జీ–1 ఎక్స్ఛేంజ్ విజిటర్లు, విదేశీ మీడియా ప్రతినిధులకు జారీ చేసే × వీసాలపై కూడా ప్రభావం చూపనుంది. వీసా వ్యవస్థపై పర్యవేక్షణ పెంచడం, జాతీయ భద్రతను బలోపేతం చేయడమే ఈ మార్పుల ఉద్దేశమని అమెరికా అధికారులు చెబుతున్నారు. అయితే ఈ నిర్ణయంపై విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా డాక్టరేట్, పరిశోధన ఆధారిత కోర్సులు, మెడికల్ ట్రైనింగ్, ప్రత్యేక సాంకేతిక రంగాల్లో చదువుతున్న విద్యార్థులకు నాలుగేళ్ల పరిమితి ఇబ్బందులు సృష్టించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ విద్యార్థుల్లో భారతీయులు అతిపెద్ద వర్గంగా ఉన్నారు. 2023–24 విద్యా సంవత్సరంలో అమెరికా విశ్వవిద్యాలయాల్లో 3.31 లక్షలకు పైగా భారతీయ విద్యార్థులు చేరినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. వీరు మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల్లో దాదాపు 30 శాతం ఉన్నారు. కొత్త నిబంధన అమల్లోకి వస్తే, నాలుగేళ్లలో తమ విద్యను పూర్తి చేయలేని భారతీయ విద్యార్థులు తప్పనిసరిగా గడువు పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో ఆలస్యం జరిగితే, వారి చట్టపరమైన నివాస స్థితిపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గడువు ముగిసేలోపు పొడిగింపు పొందలేకపోతే విద్యార్థులు చట్టపరమైన సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పరిపాలనా ఆలస్యాలు, పత్రాల సమస్యలు కూడా విద్యార్థులకు ఇబ్బందులు కలిగించవచ్చని చెబుతున్నారు. అయితే ఈ నిబంధన వెంటనే అమల్లోకి రాదు. ముందుగా కాంగ్రెస్ సమీక్షకు వెళ్లాల్సి ఉంటుంది. అధికారిక అమలు తేదీ ప్రకటించే వరకు ప్రస్తుత 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' విధానం కొనసాగుతుంది. ట్రంప్ ప్రభుత్వం వలస విధానాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో ఈ మార్పు మరో కీలక నిర్ణయంగా మారింది. అమెరికాలో ఉన్న భారతీయ విద్యార్థులు, భవిష్యత్తులో అక్కడ చదువుకోవాలని భావిస్తున్న వారికి ఈ పరిణామం అత్యంత కీలకంగా మారనుంది.

# వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తాం

వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్‌నినోపై రాష్ట్ర తొలి శాస్త్రీయ కంటింజెన్సీ ప్లాన్ విడుదల చేస్తామని తెలిపారు. ఈరోజు సచివాలయంలో ఈ ప్రణాళికను విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఆయా మండలాలు, జిల్లాల వారీగా వర్షపాతం లోటు వివరాలు అందజేయాలని అధికారులకు సూచించారు. రెండు నెలల వాతావరణ అంచనాల ఆధారంగా కార్యాచరణ రూపొందిస్తామని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు. ఐఎండీ సమాచారంతో రోజువారీ వాతావరణ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. రైతులకు పంటల ఎంపిక, నీటి వినియోగంపై శాస్త్రీయ సూచనలు అందజేస్తామని చెప్పారు. ఆయా పంట నష్టాల నివారణకు అన్ని శాఖల సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఓట్లు వేయలేదనే కక్షతోనే సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేశారు

కక్షతోనే... ఆ జిల్లాకు అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టుతో పాటు పలు నీటి పారుదల ప్రాజెక్టులను గత పాలకులు గాలికి వదిలేశారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి ఈరోజు ఆయన ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేయలేదనే కోపంతో... గిరిజనులు అధికంగా ఉండే కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు లైఫ్ లైన్ లాంటి సీతారామ ప్రాజెక్ట్‌కు గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని పొంగులేటి ఆరోపించారు. ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన బీఆర్ఎస్ పెద్దలు కడుపులో విషం పెట్టుకుని, అబద్ధాలు ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో ప్రజల కష్టాలను గుర్తించని నాటి నాయకులు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చూసి జ్ఞానం తెచ్చుకోవాలని హితవు పలికారు. "గత ప్రభుత్వం కట్టిందని మేము ఏ ప్రాజెక్ట్‌ను వదిలేయం. ఎటువంటి భేషజాలకు, పట్టుదలకు పోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. సీతారామతో పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూడా పునరుద్ధరించే తపనతో పనిచేస్తున్నాం" అని మంత్రి స్పష్టం చేశారు. దివంగత రాజశేఖర రెడ్డి హయాంలో ప్రాజెక్ట్‌లకు మహర్దశ పట్టినట్లే, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దశలవారీగా నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.

# గోల్కొండలో ఘనంగా ఆషాఢ బోనాలు.. ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల జాతర హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ లంగర్ హౌస్ చౌరస్తా వద్ద శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకతో రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల పాటు జరిగే బోనాల పండుగకు అంకురార్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, నాయకులు మధు యాష్కీ గౌడ్, మెట్టు సాయి కుమార్, నూతి శ్రీకాంత్ గౌడ్, కల్వ సుజాతతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. తెలంగాణ జానపద సంప్రదాయాలకు అద్దం పట్టే ఈ పండుగలో భాగంగా, భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో 'బోనం' సమర్పించారు. అన్నం, బెల్లం, పెరుగుతో నింపిన కుండలను నైవేద్యంగా నివేదించి, అంటువ్యాధుల నుంచి రక్షించి, పాడిపంటలతో రాష్ట్రాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, భక్తిగీతాల ఆలాపనలతో గోల్కొండ పరిసర ప్రాంతాలు మార్మోగాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటలో మొదలైన ఈ ఉత్సవాల కోసం హైదరాబాద్ పోలీసులు పటిష్ఠమైన భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం







-ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీగా భూముల సర్వే
-రైతులు రీ-సర్వే సమయంలో అందుబాటులో ఉంటూ పూర్తి సహకారం అందించాలి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 16 ( తెలంగాణ పత్రిక )

భూ భారతి కింద చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.గురువారం పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభ లో భూభారతి -- రీ-సర్వే అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పోర్టల్ ద్వారా ఇప్పటికే అనేక భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. భూముల విస్తీర్ణంలో తేడాలు, ఇతర భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం రీ-సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో చివరిసారిగా 1937లో భూ సర్వే జరిగిందని, ప్రస్తుతం ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సమగ్ర రీ-సర్వే నిర్వహించాలని ఆదేశించిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 190 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మొదటి దశలో 70 గ్రామాలను రీ-సర్వే కోసం ఎంపిక చేసినట్లు , అందులో సబ్బితం గ్రామం కూడా ఒకటని పేర్కొన్నారు.రీ-సర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, అనంతరం ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులు, వ్యవసాయ భూములను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేస్తామని తెలిపారు. సర్వే ప్రక్రియను ఆధునిక యంత్రాల సహాయంతో పూర్తి స్థాయిలో నిర్వహిస్తామని వెల్లడించారు.సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి ప్రజలకు 21 రోజుల గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వే ద్వారా 99 శాతం సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. గ్రామాల్లో రీ-సర్వే జరుగుతున్న సమయంలో ప్రజలు అందుబాటులో ఉంటూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.రోజుకు సుమారు 40 నుంచి 50 ఎకరాల వరకు సర్వే నిర్వహిస్తామని, ఏ భూములను సర్వే చేయనున్నారనే సమాచారాన్ని ముందుగానే అందిస్తామని, సంబంధిత రైతులు నిర్దేశిత సమయంలో తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు.రీ-సర్వే ద్వారా రూపొందించే భూ వివరాలు రాబోయే 60 నుంచి 70 సంవత్సరాల వరకు ఉపయోగపడేలా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భూధార్ కార్డుల జారీకి ఈ రీ-సర్వే కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజయ్య, సర్పంచ్ నూనె సరోజన, సర్వేయర్ లు,రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ఎస్పీ ప్రత్యేక దృష్టి

-బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 16, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. గురువారం బోయినపల్లి మండలం కోదురుపాక చౌరస్తా వద్ద తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, బోయినపల్లి ఎస్ఐతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రమాదాలకు దారితీసే కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం, తగిన స్ట్రీట్ లైటింగ్ కల్పించడం, రోడ్డు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల విలువైన ప్రాణాలను కాపాడేందుకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించి సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.అనంతరం ఎస్పీ మిడ్ మానేర్ డ్యామ్ను సందర్శించి, సంబంధిత ఇంజనీర్లతో డ్యామ్ భద్రత, తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. డ్యామ్ పరిసర ప్రాంతాల్లో ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు గృహ నిర్బంధం

-రైతుల సమస్యలు ప్రశ్నిస్తామనే భయంతోనే నిర్బంధాలు: మెచ్చా
-“ఇది ప్రజా పాలన కాదు.. నిర్బంధాల పాలన” అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 16



రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధమైన భారత రాష్ట్ర సమితి నాయకులపై ప్రభుత్వం ముందస్తు నిర్బంధాలకు పాల్పడిందని, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగ కాంతారావు పిలుపు మేరకు నిరసన కార్యక్రమానికి సిద్ధమైన నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్లకు తరలించారు. ఇదే క్రమంలో దమ్మపేట మండలం తాటి సుబ్బన్నగూడెంలోని తన నివాసంలో మెచ్చా నాగేశ్వరరావును గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల సమస్యలను నిలదీస్తారనే భయంతోనే ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి సహా మంత్రులు జిల్లాకు వస్తున్న సమయంలో ప్రజా సమస్యలను ప్రశ్నించకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఎన్నికలకు ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై ప్రశ్నిస్తే అరెస్టులు చేయించడం దురదృష్టకరమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఆ హక్కును కాలరాయడం తగదన్నారు. రైతులు, ప్రజల సమస్యలపై తమ పోరాటం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని, కేసులు పెట్టినా, నిర్బంధాలు చేసినా వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలకు స్వస్తి చెప్పి, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రక్తదాన శిబిరం : రక్తదానం మహాదానం ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేసి సమాజానికి సేవ చేయాలి: డా. చంద్రకాంత్

తానూర్: 16జూలై (తెలంగాణ పత్రిక)





మండల కేంద్రం లోని ఓంకార్ డి కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం “జీవన్ దాన్ వాలంటరీ బ్లడ్ సెంటర్”అసోసియేషన్ సమన్వయంతో రక్తదానం శిబిరం నిర్వహించారు. మండలంలోని యువకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు,ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానం చేయాలని ఎస్సై షేక్ జుబేర్ సూచించారు. సర్పంచ్ సుగంధ మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితిలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. రక్తదానం చేసిన దాతలకు నిర్వాహకులకు అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఫారుక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుండ్లిక్, ఆలయ కమిటీ అధ్యక్షులు పోశెట్టి, నాయకులు శివాజీ పటేల్, పండరి, డాక్టర్స్,అనిల్ కుమార్ జాదవ్, ముత్యం రెడ్డి, మహేష్ గాడే, నాగభూషణ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సామాజిక సేవా సంస్థల సభ్యులు, గ్రామస్తులు, జీవన్ దాన్ బ్లడ్ సెంటర్ వాలంటరీలు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణ ఐకాన్ టవర్

-టవర్ బాగు చేయించాలని కలెక్టర్ కు మాజీ కౌన్సిలర్ జయశ్రీ విజ్ఞప్తి.




జగిత్యాల పట్టణ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 16

జగిత్యాల పట్టణ నడిబొడ్డున గల గడియారం (టవర్) అతి పురాతన కట్టడం.మన పూర్వీకులు అందించిన ఒక ప్రముఖ గుర్తింపు చిహ్నం.ఈ రోజు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య దోరణితో టవర్ కు అంటించిన గ్రానైట్ రాళ్ళు ఊడిపోయి,వర్షానికి ఊడిపోయిన చోట నీరు లోపలికి వెళ్లడంతో గోడలు నానిపోయి,ఒక్కొక్క గ్రానైట్ రాయి ఊడిపోయి గడియారం చెడిపోతుంది.2014 నుండి 2019 కౌన్సిల్ ఉన్నప్పుడు టవర్ రెనోవేషన్ చేసి గోడలకు టైల్స్ మాదిరిగా గ్రానైట్ తో నిర్మాణము చేసారు.కానీ అవి ఇప్పుడు ఊడిపోయి కట్టడం శిథిలావస్థకు చేరే అవకాశం ఉంది.జగిత్యాల మున్సిపాలిటీ వందలకోట్లతో అభివృద్ధి చేపడుతున్నట్లు చెప్పుతున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఈ పురాతన కట్టడం కనపడత లేదా? టవర్ ప్రక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వల్ల కూడ దెబ్బతినే అవకాశం ఉన్న దృష్ట్యా దాన్ని తొలగించి వేరే ప్రదేశంలో వేసినట్లయితే ముప్పు తప్పుతుంది.టవర్ కు ఉన్న గడియారాలు కూడ పని చేయడం లేదు,టవర్ లోపల ప్రతి రోజు లైట్స్ వెలిగే విధంగా ఏర్పాటు చేసినట్లయితే ఆకర్షనీయంగా ఉంటుంది. టవర్ చుట్టూ ఫ్లెక్సీలు పెట్టకుండా అదికారులు పర్యవేక్షణ చేసి తొలగించే విధంగా,ఫ్లెక్సీలు పెట్టకుండా అవగాహన కల్పించాలి.ఈ కట్టడం మీద గతంలో కలెక్టర్లకు కూడ దరఖాస్తులు ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో దినదినం కట్టడం చెడిపోయి శిథిలావస్థకు చేరే అవకాశం ఉంది.కావున, ఇప్పటికైనా టవర్ ను పూర్తి స్థాయిలో బాగుచేయించి, గడియారాలు పని చేసే విధంగా, లైటింగ్ ఏర్పాటు చేసి టవర్ అందాన్ని పెంచి మనకు ఐకాన్ గా ఉన్న టవర్ ను కాపాడాలని పట్టణ ప్రజల పక్షాన మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు కాంగ్రెస్ అండ

-బహదూర్‌పల్లిలో మూడు హెల్ప్‌డెస్క్‌లు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 16:

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహదూర్‌పల్లి డివిజన్‌లో మూడు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలను హన్మంత్ రెడ్డి ఈ హెల్ప్‌డెస్క్‌ల పనితీరును పరిశీలించి, ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పార్టీ నాయకులకు సూచించారు.
294 బహదూర్‌పల్లి డివిజన్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కొలను హన్మంత్ రెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్లకు దరఖాస్తుల నింపడం, అవసరమైన పత్రాల సమర్పణ, సందేహాల నివృత్తి వంటి అంశాల్లో సహాయం అందించేందుకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైసిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒక హెల్ప్‌డెస్క్‌ను వార్డు కార్యాలయంలో, మరో రెండు హెల్ప్‌డెస్క్‌లను ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల ద్వారా ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, దరఖాస్తుల భర్తీతో పాటు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నారు. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా సహకరించడం ప్రజాస్వామ్య బలోపేతానికి అవసరమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో సహకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైసిగారి అనిరుధ్, వేణు, శ్రవణ్ కుమార్, పరశురామ్, దుడ్డు రాహుల్, ధర్మారెడ్డి, మణిదీప్, జబ్బార్ పటేల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలతో వంటింట్లో మంట

-వంటనూనెల ధరలు పెరగడంతో సామాన్య కుటుంబాల పై భారం




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 16

పండగల సీజన్ దగ్గరపడుతున్న తరుణంలో వంటింట్లో మరోసారి సెగ మొదలైంది. గత ఏడాది కాలంగా వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగి గృహిణుల బడ్జెట్‌ను కుదిపేస్తున్నాయి. ప్రధాన వంటనూనెల ధరలు సగటున 128 శాతం వరకు పెరిగినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ నివేదిక వెల్లడించింది ప్రస్తుత ధరలు ఇలా జూలై 3వ తేదీ నాటికి రిటైల్ మార్కెట్‌లో ప్రధాన వంటనూనెల ధరలు ఈ విధంగా ఉన్నాయి.

పామాయిల్ : లీటర్ రూ.147.97
పల్లి నూనె : లీటర్ రూ.165
సన్‌ఫ్లవర్ ఆయిల్ : లీటర్ రూ.180

గత ఏడాదితో పోలిస్తే అన్ని రకాల వంటనూనెల ధరలు రూ.30 నుంచి రూ.50 వరకు పెరిగాయి. రిటైల్ వ్యాపారులు సైతం పండగల సీజన్‌లో డిమాండ్ పెరుగుతుందనే అంచనాతో నిల్వలను తగ్గించి, ధరలను పెంచుతున్నట్లు తెలుస్తోంది పామాయిల్ ధర 11 శాతం, సోయా ఆయిల్ 6 శాతం, సన్‌ఫ్లవర్ ఆయిల్ 20 శాతం పెరిగినట్లు పరిశ్రమ వర్గాలు తెలపగా విచ్చలవిడిగా పెరుగుతున్న వంటనూనె ధరలతో సామాన్య కుటుంబాలపై పెద్ద ఎత్తున భారం పడుతు నెత్తిపై గుది బండల తయారైందంటూ సామాన్య కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

## రెండు గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

-రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకమును సద్వినియోగం చేసుకోండి
-కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 16



అన్నీ ప్రైవేట్,ప్రభుత్వ హాస్పిటల్స్ లలో పెంచిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు అన్నారు గురువారం రోజున మండలంలోని శ్రీగాధ,రాజుపేట గ్రామాలలో నలుగురు లబ్ధిదారులు లత,శిరీష,ప్రకాష్, సుష్మ,లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం రెండు లక్షల ఇరవై నాలుగు వేల అయిదు వందల రూపాయలను కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్ష హన్మాండ్లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నారని మహిళలను వ్యాపారం లోకీ తీసుకువచ్చి ప్రోత్సహించి కోటీశ్వరులను చేస్తున్నారని అన్నారు,నవంబర్ నుండి కొత్తగా ఇందిరమ్మ ఇన్స్యూరెన్సు పథకం ప్రవేశపెడుతున్నారని దీనితో భూమి లేని రైతులకు కూడా 5లక్షల బీమా అందుతున్నదన్నారు మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను పర్ష హన్మాండ్లు కోరారు ఈకార్యక్రమంలో నాయకులు వేముల శ్రీనివాస్ గౌడ్,పర్శ శ్రీనివాస్,అల్లే రాజం,దిడ్డి నవీన్,పెద్ది లక్ష్మణ్,అల్లే రాజయ్య,దిడ్డి కిష్టయ్య,గౌరినేని భగవంత రావు,శ్రావణ్ రావు,నర్సింలు, బండి సత్యం,తొండ్ల నర్సింలు,స్వామి,శేఖర్,రమేష్ ,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోండి... ఫసల్ బీమా అమలు చేయండి - బీజేపీ పాదయాత్ర

ఇల్లంతకుంట జూలై 16 తెలంగాణ పత్రిక



ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇల్లంతకుంట మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రేపాక గ్రామం నుండి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం పసల్ బీమా పథకాన్ని అమలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కరువు వచ్చి పత్తి, వరి పంటలు ఎండిపోతే రైతులకు నష్టపరిహారం అందించేది ఈ పథకం ద్వారానే. కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది" అని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఫసల్ బీమాను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, మేకల మల్లేశం చీమల గట్టు, శ్రీనివాస్, బత్తిని స్వామి తదితరుల పాల్గొన్నారు

## యాక్షన్ ప్లాన్ ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి:

# జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 16, తెలంగాణ పత్రిక

యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. నిర్మాణాల పురోగతిని ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. గురువారం హౌసింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తదితరులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు మరియు అన్ని మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. మంజూరైన ఇళ్ల సంఖ్య, నిర్మాణాల వివిధ దశలు, పూర్తయిన గృహాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పూర్తిస్థాయి పారదర్శకతతో అమలు చేయాలని,



గుడిసెలు, రేకుల షెడ్లలో నివసిస్తున్న నిజమైన అర్హులకే ఇళ్లను మంజూరు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకునేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఏఈలు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో నిర్మాణాలను పరిశీలించి, పనుల్లో వేగం తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణాల మంజూరు ప్రక్రియలో ఎలాంటి అలసత్వానికి తావు ఇవ్వకుండా, రెండో దశలో నిర్మాణానికి ఆసక్తి ఉన్న అర్హులైన లబ్ధిదారులకు కూడా మంజూరు చేయాలని పేర్కొన్నారు.వన మహోత్సవానికి పూర్తి సన్నాహాలు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా లక్ష్యానికి అనుగుణంగా మొక్కల నాటేందుకు అన్ని శాఖలు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన మొక్కలను సిద్ధంగా ఉంచడంతో పాటు, ముందుగానే గుంతలు తవ్వి నాటేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీపీఓ జయశీలతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాలనీల్లో కట్టడి లేని హెవీ వాహనాలు

-అధికారుల మౌనం ఎందుకు?
-ఓవర్‌లోడ్ డంపర్లతో ప్రజల ప్రాణాలపై చెలగాటం..
-ట్రాఫిక్, కాలుష్యం, ప్రమాదాలపై స్థానికుల ఆందోళన

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, (ప్రత్యేక ప్రతినిధి) జూలై 16:





కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మహదేవపురం, కైసర్‌నగర్, ఆల్విన్ కాలనీ, పరిసర ప్రాంతాల్లో నివాస కాలనీల ప్రధాన రహదారులపై భారీ డంపర్లు, టిప్పర్లు, మట్టి, ఇసుక, నిర్మాణ వ్యర్థాలను పరిమితికి మించి లోడ్ చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా పట్టపగలే సంచరిస్తుండటం స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఉదయం వేళల్లో విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున రాకపోకలు సాగించే సమయంలోనే ఈ భారీ వాహనాలు కాలనీల్లోకి విచ్చలవిడిగా ప్రవేశిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రోజురోజుకు ఈ పరిస్థితి తీవ్రరూపం దాల్చుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా మహదేవపురం అన్నపూర్ణేశ్వరి ఆలయం సమీపంలో రహదారి కొంతమేర ఇరుకుగా ఉండటంతో అక్కడ నుంచి పెద్ద పెద్ద లారీలు నో ఎంట్రీ సమయాల్లో కూడా ప్రయాణిస్తుండటం వల్ల టూ వీలర్ వాహనదారులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. కొద్ది రోజుల క్రితం ఒక ట్యాంకర్ వల్ల ఓ వ్యక్తి యాక్సిడెంట్ కి గురయ్యాడు. వాహనాల్లో మట్టిని, నిర్మాణ వ్యర్థాలను వాహనం సామర్థ్యానికి మించి లోడ్ చేసి తీసుకెళ్లడమే కాకుండా, చాలా సందర్భాల్లో తార్పాలిన్‌తో కప్పకుండా తరలించడం వల్ల రహదారులపై దుమ్ము ఎగిసి గాలి కాలుష్యం పెరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. డంపర్ల నుంచి రోడ్డుపై జారిపడుతున్న మట్టి, రాళ్లు ద్విచక్ర వాహనదారులకు ప్రాణాంతకంగా మారుతున్నాయని, చిన్నారులు పాఠశాలలకు వెళ్లే సమయంలోనూ, ప్రజలు నడిచి వెళ్లే సమయంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందని వారు చెబుతున్నారు. కాలనీల్లోని ఇరుకైన రహదారులపై భారీ వాహనాలు వేగంగా ప్రయాణించడం వల్ల ఎదురెదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల కథనం ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వరుసగా భారీ డంపర్లు తిరుగుతుండటం సాధారణంగా మారింది. రోడ్లపై దుమ్ము పేరుకుపోవడం, వాహనాల నుంచి వస్తున్న నల్లపొగ, డీజిల్ కాలుష్యం కారణంగా శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు, కంటి ఇబ్బందులు పెరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాలనీల్లో నివసించే వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు.

**చట్టాలు ఏమి చెబుతున్నాయి...?**

**మోటారు వాహనాల చట్టం--1988**

(మోటార్ వెహికల్స్ యాక్ట్, 1988) ప్రకారం వాహనాలు అనుమతించిన లోడ్ పరిమితిని మించి రవాణా చేయరాదు. పరిమితికి మించి లోడ్ చేస్తే జరిమానాలు, ఇతర చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉంది. అలాగే " సెంటర్ మోటార్ వెహికల్స్ రూల్స్", 1989 ప్రకారం లోడ్ సురక్షితంగా బిగించి ఉండాలి. రోడ్డుపై మట్టి, ఇసుక, రాళ్లు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. నిర్మాణ సామగ్రి లేదా మట్టిని తరలించే వాహనాలు తప్పనిసరిగా తార్పాలిన్‌తో కప్పి తరలించాల్సి ఉంటుంది. గాలి కాలుష్య నియంత్రణకు సంబంధించి వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం--1981 ప్రకారం ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా కాలుష్యాన్ని పెంచే చర్యలను అరికట్టే బాధ్యత సంబంధిత శాఖలపై ఉంటుంది. ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులు అవసరమైతే 'నో ఎంట్రీ' సమయాలు అమలు చేసి భారీ వాహనాల రాకపోకలను నియంత్రించవచ్చు. అయితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఈ నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీఏ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం లేదని, ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శిస్తున్నారు. కొంతమంది అధికారులు చోద్యం చూస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రతి రోజూ ఇదే మార్గాల్లో భారీ వాహనాలు తిరుగుతున్నా తనిఖీలు ఎందుకు జరగడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ప్రమాదాలు జరగకముందే నివారణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాలనీల్లో భారీ వాహనాల ప్రవేశానికి సమయ పరిమితులు విధించాలని, ఓవర్‌లోడ్ వాహనాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని, తార్పాలిన్ లేకుండా ప్రయాణించే డంపర్లపై భారీ జరిమానాలు విధించాలని, ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీఏ, జీహెచ్ఎంసీ సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. "ప్రజల ప్రాణాల కంటే నిబంధనల ఉల్లంఘనకు ప్రాధాన్యత ఇస్తున్నారా? ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు?" అనే ప్రశ్నలు ఇప్పుడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. కాలనీల్లో హెవీ వాహనాల అనియంత్రిత సంచారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళలే సమాజానికి దిక్సూచి

-ప్రజాధర్బార్ పుస్తకావిష్కరణలో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపు.

జగిత్యాల ప్రతినిధి,జూలై 16(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర, దేశ అభివృద్ధి మహిళల చేతుల్లోనే ఉందని రాజ్యసభ సభ్యులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అన్నారు.హైదరాబాద్ విద్యానగర్ లోని కృష్ణయ్య కార్యాలయంలో జగిత్యాల కు చెందిన సామాజిక సేవకురాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ దాసరి రజిని తదితరులు కలిసి గురువారం కృష్ణయ్య రచించిన ప్రజా



ధర్బార్ పుస్తకావిష్కరణలో పాల్గొని ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మహిళలు ఈ సమాజానికి దిక్సూచిలా ఉండాలన్నారు. మహిళలు ముందుండి సమాజాన్ని చైతన్యపరుస్తూ, నిరంతరం పోరాటం చేస్తేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన పిలుపునిచ్చారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం మహిళలు ముందుండి పోరాడాలని కృష్ణయ్య అభిప్రాయపడ్డారు.మహిళా శక్తి లేనిదే సమాజ ప్రగతి సాధ్యం కాదనీ,బీసీ సంక్షేమం,సామాజిక న్యాయం కోసం మహిళలు నాయకత్వం వహిస్తే దేశం వేగంగా ముందుకు వెళ్తుందని కృష్ణయ్య ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రచయిత, దర్శకుడు అశోక్ కుమార్, సంఘ సేవకురాలు వెంకట్ శోభ,గాయకులు వినయ్,నటుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతో ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించాలి

**-రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయి**
**-వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలి**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 16 ( తెలంగాణ పత్రిక )

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా సాగు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షగురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాఖ నిర్వహించిన అంచనాల ప్రకారం 207 గ్రామాలు మోస్తరు ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని, అయితే తీవ్ర ప్రభావం లేదా స్వల్ప ప్రభావం ఉన్న గ్రామాలు ఏవీ లేవని కలెక్టర్ తెలిపారు.జూలై 15 నాటికి జిల్లాలో మొత్తం 91,136 ఎకరాల్లో పంటల సాగు అంచనా వేయగా, ఇందులో 10,510 ఎకరాలు వర్షాధార పంటలు, 80,626 ఎకరాలు సాగునీటి ఆధారిత పంటలు ఉన్నాయని తెలిపారు. ఇంకా 1,84,671 ఎకరాల్లో సాగు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో జూలై 16 నుంచి 31 వరకు జిల్లాలో 89,892 ఎకరాల్లో వివిధ పంటల సాగుకు వ్యవసాయ శాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. ఇందులో 84,500 ఎకరాల్లో వరి, 1,814 ఎకరాల్లో కందులు, 1,182 ఎకరాల్లో



పెసల్లు, 186 ఎకరాల్లో మినుములు, 136 ఎకరాల్లో అలసందలు, 16 ఎకరాల్లో ఉలవలు, 8 ఎకరాల్లో ఆముదం, 925 ఎకరాల్లో మొక్కజొన్న, 3 ఎకరాల్లో పశుగ్రాస జొన్న, 471 ఎకరాల్లో కూరగాయలు, 651 ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేయనున్నట్లు తెలిపారు.ప్రతిపాదిత సాగుకు అవసరమైన 17,259.03 క్వింటాళ్ల విత్తనాలకు గాను జిల్లాలో ఇప్పటికే 21,564.44 క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులకు విత్తనాల కొరత తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, తక్కువ కాలంలో దిగుబడి

| | |
|---|---|
| 1 | **Impact of the El Niño** |
| | a. Number of villages with less impact : 00 |
| | b. Number of villages with moderate impact : 207 |
| | c. Number of villages vulnerable : 00 |
| 2 | **Expected area to be sown upto 15th July -2026** |
| | a. Rainfed : 10510 Acres |
| | b. Irrigated : 80626 Acres |
| | **Total : 91136 Acres** |
| 3 | **Total Left over area unsown as on 15th July -2026 :184671 Ac** |
| 4 | **Crops proposed for cultivation from 16th July to 31st July -202 Seed Requirement & Availability :** |

| Sl.No | Name of the Crop | Area Planned in Acres | Seed re-quirement in Qtls. | Seed position as on date i Qtls. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Red gram | 1814 | 72.56 | 21.3 |
| 2 | Green Gram | 1182 | 94.56 | 14.54 |
| 3 | Black gram | 186 | 14.88 | 2.1 |
| 4 | Cow Pea | 136 | 13.6 | 1.1 |
| 5 | Horse Gram | 16 | 0.64 | 0* |
| 6 | Castor | 8 | 0.24 | 0* |
| 7 | Paddy | 84500 | 16900 | 21344 |
| 8 | Maize | 925 | 92.5 | 165 |
| 9 | Fodder Jowar | 3 | 0.24 | 0* |
| 10 | Vegetables | 471 | 4.71 | 5.1 |
| 11 | Others | 651 | 65.1 | 11.3 |
| | **Total** | **89892** | **17259.03** | **21564.44** |


* Locally available Seed.

వచ్చే ప్రత్యామ్నాయ పంటలు, వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటల సాగుపై సాంకేతిక సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించే పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, సాగు విధానాలను పాటిస్తూ సకాలంలో విత్తనాలు వేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ఒక ప్రకటనలో సూచించారు.

# స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా ఎదగాలి







**-మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి**
**-ప్రభుత్వం శిక్షణ, రుణాలు అందిస్తుంది.. విజయవంతం చేయాల్సిన బాధ్యత లబ్ధిదారులదే**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 16 ( తెలంగాణ పత్రిక )

స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,స్వయం ఉపాధి శిక్షణలో తొలి బ్యాచ్‌లో 1,200 మంది శిక్షణ పొందడం అభినందనీయమని తెలిపారు. తొలి బ్యాచ్ సాధించిన విజయాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలిచి స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.మహిళలు తమ ప్రతిభను, నైపుణ్యాలను పరిమితం చేసుకోకుండా సృజనాత్మకంగా ఆలోచిస్తూ కొత్త అవకాశాలను అన్వేషించాలని సూచించారు. సంప్రదాయ కోర్సులకే పరిమితం కాకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని తెలిపారు.మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యాపారాలు ప్రారంభించాలని, ఇద్దరు లేదా ముగ్గురు కలిసి చిన్న తరహా యూనిట్లను ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), వీ-హబ్‌తో అవసరమైన అనుసంధానాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. టామ్‌కామ్ ద్వారా విదేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా జర్మనీ, జపాన్ దేశాల్లో నర్సులకు అధిక డిమాండ్ ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారికి అవసరమైన శిక్షణ అందిస్తామని వెల్లడించారు.ప్రభుత్వం తరఫున శిక్షణ, తక్కువ వడ్డీపై రుణాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తామని, అయితే వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత లబ్ధిదారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. యూనిట్‌పై పూర్తి యాజమాన్య భావనతో పనిచేస్తేనే విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదుగా గలరని అన్నారు.స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేలా అవసరమైన నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక సహాయం, ఇతర మద్దతును జిల్లా యంత్రాంగం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూ బి ఐ )నట్రాజ్ఎల్.డి.ఎం. ప్రవీణ్ కుమార్, ఏపీ డి.రవీందర్,డి.పి.ఎం.రమణ, ఆర్.శెట్టి.డైరెక్టర్ వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు, యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ప్రతినిధులు, శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు ,పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు నివాళి

జుక్కల్ ఆర్సీ / తెలంగాణ పత్రిక జూలై 16

నిజాంసాగర్ మండలం గోర్గల్ గ్రామానికి చెందిన యువకులు జంజూరు దినేశ్, జంజూరు రమేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాదకర ఘటనపై స్పందించిన జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శుక్రవారం గోర్గల్ గ్రామానికి చేరుకుని వారి భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దినేశ్, రమేశ్ అకాల మరణం ఎంతో బాధాకరమని అన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని కోరారు.





బాధిత కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ప్రజా పండరి, నాయకులు అజ్జం దుర్గయ్య, గోలి లక్ష్మణ్, కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు.

# మల్లూరు హేమచల క్షేత్ర అభివృద్ధికి పెద్దపీట:మంత్రి సీతక్క

మంగపేట, జూలై 16 (తెలంగాణ పత్రిక):

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులో స్వయంభూగా వెలసిన 'రెండవ యాదాద్రి'గా ప్రసిద్ధిగాంచిన శ్రీ హేమచల లక్ష్మీ నరసింహ స్వామిని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన ధనసరి అనసూయ సీతక్కకు ఆలయ ప్రధాన అర్చకులు, ఈఓ బైరీ విరస్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్ర, ప్రాముఖ్యతను మంత్రికి అర్చకులు వివరించారు.ఆలయ అభివృద్ధిపై అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ధనసరి అనసూయ సీతక్క పాల్గొని పలు కీలక ప్రకటనలు చేశారు. రానున్న స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని మల్లూరు క్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు కనీస సౌకర్యాల కల్పన లక్ష్యంగా రూ. 3 కోట్లతో కళ్యాణ మండపం, అన్నదాన సత్రం, మరుగుదొడ్ల నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని ఈఓను ఆదేశించారు. కోమటిపల్లిలోని ముక్కుడు పోచమ్మ తల్లి ఆలయం వద్ద భక్తుల కోసం భారీ షెడ్డును త్వరలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, ఏటూరునాగారం నుండి బూర్గంపహాడ్ వరకు రూ. 41 కోట్లతో రోడ్డు పనులు, కోమటిపల్లి - కటాపూర్ మధ్య బీటీ రోడ్డు పనులు మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తవుతు oదని మంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హేమచల క్షేత్రాన్ని సందర్శించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టుపెల్లి



వెంకటేశ్వర్లు, ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, డీఎఫ్ఓ వికాస్ మినా, ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా/మండల అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మిడ్ మానేరులోకి నీరు నింపి దిగువకు విడుదల చేయాలి

**-ఇల్లంతకుంట మండలం పొత్తూర్ బ్రిడ్జిపై రైతులు, బిఆర్ఎస్ ధర్నా**



ఇల్లంతకుంట, జూలై 16, తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం పొత్తూర్ బ్రిడ్జి పై గురువారం రైతులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు.మిడ్ మానేరులోకి నీరు నింపి దిగువ ప్రాంతాలకు వెంటనే నీటిని విడుదల చేయాలనిలి డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కన్నెపల్లి పంపు ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం నీటిని తరలించకుండా నిర్లక్ష్యం చేస్తోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం నీటిని విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ధర్నా కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడంతో ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.రైతుల ధర్నాకు మద్దతుగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి ఘన సన్మానం



ముధోల్:16జూలై(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా సాపేవార్ కిష్టయ్య ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పిటిసి సురేందర్ రెడ్డి, సర్పంచ్ ఏజాజోద్దీన్,మాజీ ఎంపీపీ ఆఫ్రోజ్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించి శుభ కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు కిష్టయ్య మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, మాజీ శాసనసభ్యులు విట్టల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లోమాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ గౌడ్,సయ్యద్ ఖలీద్,సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ బషీర్,సీనియర్ నాయకులు విశ్వంబర్, సంజయ్ కుమా ర్, అశోక్, ఇమ్రాన్ ఖాన్, షారుఖ్ ఖాన్, ధర్మేందర్, సాయిబాబ, రవి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా

**-బహుళ అంతస్తుల నిర్మాణాలు.**
**-వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి.**
**-సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి**

రాజేంద్రనగర్ ప్రతినిధి, జూలై 16 తెలంగాణ పత్రిక



శంషాబాద్ పట్టణ శివారులోని సాయి బాలాజీ కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తు అపార్ట్మెంట్ కట్టి ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్న బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులను సిపిఐ మండల కార్యదర్శి నర్రాగిరి డిమాండ్ చేశారు. పట్టణం నడిబొడ్డున శివారులలో ఇంతటి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే జిహెచ్ఎంసి అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు అక్రమ నిర్మాణాలు చేస్తున్న బిల్డర్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని నర్రాగిరి అధికారులకు తెలిపారు.

## పాపన్నపేట పాఠశాలలో కథక్ నృత్య ప్రదర్శన



పాపన్నపేట: జులై 16:(తెలంగాణ పత్రిక)



భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్యం, సంస్కృతి, వారసత్వాన్ని యువతకు చేరవేసి వాటి పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో స్పిక్ మెకే సంస్థ పనిచేస్తుందని కథక్ కళాకారిణి అనిష్క అగర్వాల్ వెల్లడించారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో పాపన్నపేట ఉన్నత కేజీబీవీ పాఠశాలల్లో కథక్ నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కథక్ కళాకారిణి అన్షికా అగర్వాల్ కథక్ నృత్య చరిత్ర, సంప్రదాయం, అభినయం, తాళం, లయ, హస్తముద్రలు, పాద విన్యాసాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రత్యక్ష నృత్య ప్రదర్శనతో విద్యార్థులను ఆకట్టుకుని, భారతీయ శాస్త్రీయ కళల విశిష్టతను తెలియజేశారు. కళల ద్వారా క్రమశిక్షణ, ఏకాగ్రత, సృజనాత్మకత, భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పిక్ మెకే వాలంటీర్ కార్తిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన బోరు మోటర్ ప్రారంభించిన సర్పంచ్ మల్లుగారి పద్మ

-వార్డు సభ్యురాలు గొల్ల సుశాంతికను అభినందించిన స్థానిక వార్డు ప్రజలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 16

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని 7వ వార్డులో గత 15 రోజులుగా బోరు మోటార్ చెడిపోవడంతో పూర్తిగా నీటి సరఫరా నిలిచిపోయింది ఇట్టి విషయాన్ని స్థానిక కాలనీవాసులు వార్డు సభ్యురాలు గొల్ల సుశాంతిక కు తెలుపగా తక్షణమే తాను సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సగౌడ్ దృష్టికి తీసుకువెళ్లింది వెంటనే స్పందించిన సర్పంచ్ కొత్త బోరు మోటార్ ఏర్పాటు చేయించారు ఈసందర్భంగా 7వ వార్డు ప్రజలు సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ కి వార్డు సభ్యురాలు గొల్ల సుశాంతికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అడగగానే కొత్త బోర్ మోటర్ కోసం కృషి చేసిన వార్డు సభ్యురాలు గొల్ల సుశాంతిక నిశాంత్ ను వార్డు ప్రజలు అభినందించారు.

## కంబాపూర్‌లో కాకి వాగుపై రిటైనింగ్ వాల్‌కు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శంకుస్థాపన

జుక్కల్ ఆర్సీ/ (తెలంగాణ పత్రిక) జూలై 16





పిట్లం మండలం కంబాపూర్ గ్రామంలో కాకి వాగుపై నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఈరోజు శంకుస్థాపన చేశారు.ఐఈ సందర్భంగా కంబాపూర్, గోద్మగావ్ గ్రామాల్లో పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే స్పందించి బోర్‌వెల్ తవ్వించి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆకృతి కన్స్ట్రక్షన్స్ అనుకుని ఉన్న ప్రభుత్వ భూమి ఇప్పుడేమైంది








-34 గుంటల స్థలం మాయమౌతుంటే రెవెన్యూ యంత్రాంగం ఏమి చేస్తుంది?

-అపార్ట్మెంట్ వాసులకి ప్రైవేట్ స్థలం కొని గేటు ఏర్పాటు చేయాలి...

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 16:

"ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత వహించాల్సిన రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాచుపల్లి పరిధిలోని సర్వే నంబర్ 454లో ఉన్నట్లు పేర్కొంటున్న 34 గుంటల ప్రభుత్వ భూమి విషయంలో నెలకొన్న వివాదంపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని ఆశాజ్యోతి ఉమెన్ నెట్‌వర్క్ అధ్యక్షురాలు రమణి మాల్యాల డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిగా గతంలో బోర్డు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టిన స్థలంలో ప్రస్తుతం కొంతభాగానికి మాత్రమే ఫెన్సింగ్ వేయడం, మిగిలిన భాగాన్ని వదిలేయడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆమె ఆరోపించారు. సర్వే నంబర్ 454లోని 34 గుంటల ప్రభుత్వ భూమిని మూడు భాగాలుగా విభజించి సుమారు 30 గుంటల వరకు మాత్రమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం వెనుక అసలు కారణాలేమిటో అధికారులు స్పష్టం చేయాలని రమణి మాల్యాల కోరారు. గతంలో ఇదే భూమిని ప్రభుత్వ స్థలంగా గుర్తిస్తూ అప్పటి తహసీల్దార్ (ఎమ్మార్వో) పూల్ సింగ్ ఆధ్వర్యంలో బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు రక్షణ చర్యలు ప్రారంభించారని, రహదారి పనులు చేపడుతుండగా మూడు సార్లు జేసీబీలతో తవ్వకాలు కూడా నిర్వహించారని గుర్తు చేశారు. అలాంటి స్థలం ఇప్పుడు ఎలా ప్రైవేట్ భూమిగా మారిందనే అంశంపై రెవెన్యూ శాఖ, మున్సిపల్ అధికారులు ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రస్తుతం 34 గుంటల భూమిలో కొంత భాగానికే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, మిగిలిన సుమారు 400 గజాల భూమిని వదిలేయడం వల్ల భవిష్యత్తులో ఫ్లాట్ యజమానులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. అపార్ట్మెంట్‌కు ప్రవేశ మార్గం అవసరమైతే ప్రభుత్వ భూమిని ఉపయోగించకుండా సంబంధిత బిల్డర్ చట్టబద్ధంగా ప్రైవేట్ భూమిని కొనుగోలు చేసి రహదారి, గేటు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గతంలో ఇదే ప్రాంతంలో ఓ పేద కుటుంబం చిన్న పాక వేసుకుని పశువులను ఉంచుకున్న సందర్భంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి చర్యలు తీసుకున్నారని, అదే నిబంధనలు పెద్ద నిర్మాణ సంస్థల విషయంలో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. చట్టం ముందు పేద, ధనిక అనే తేడా ఉండకూడదని, అందరికీ ఒకే న్యాయం వర్తించాలని ఆమె అన్నారు. ఇప్పటికే ఫెన్సింగ్ చేసిన భాగంతో పాటు మిగిలిన ప్రభుత్వ భూమిని కూడా వెంటనే రక్షించాలని, సంబంధిత బిల్డర్, అపార్ట్మెంట్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి వాస్తవ పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**ప్రభుత్వ భూములపై చట్టాలు ఏమంటున్నాయి?**

తెలంగాణలో ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత ప్రధానంగా తెలంగాణ భూ ఆదాయ చట్టం, తెలంగాణ భూ ఆక్రమణ చట్టం, 1905) తదితర నిబంధనల ప్రకారం రెవెన్యూ శాఖపై ఉంటుంది. ప్రభుత్వ భూమిని అనుమతి లేకుండా ఆక్రమించడం, ఫెన్సింగ్ వేయడం, వినియోగించడం లేదా నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది. అటువంటి సందర్భాల్లో తహసీల్దార్ లేదా సంబంధిత రెవెన్యూ అధికారి నోటీసులు జారీ చేసి వివరణ కోరే అధికారం కలిగి ఉంటారు. ఆక్రమణ నిర్ధారణైతే ఆ ఆక్రమణను తొలగించడం, నిర్మాణాలను కూల్చివేయడం, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలు తీసుకోవచ్చు. అవసరమైతే పోలీసు సహాయంతో అమలు చర్యలు కూడా చేపట్టే అవకాశం ఉంటుంది. అదేవిధంగా, అనుమతులు పొందేటప్పుడు తప్పుడు వివరాలు సమర్పించడం లేదా ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా చూపించి లబ్ధి పొందేందుకు ప్రయత్నించడం నిర్ధారణైతే సంబంధిత చట్టాల ప్రకారం క్రిమినల్ చర్యలు కూడా ఎదుర్కోవాల్సి రావచ్చు. నిర్మాణాలకు సంబంధించి మంజూరైన అనుమతులు, లేఅవుట్‌లు, ప్రవేశ మార్గాలు, రహదారులు అన్నీ సంబంధిత అధికారుల ఆమోదంతోనే ఉండాలి.

**సమగ్ర సర్వేకు డిమాండ్**

సర్వే నంబర్ 454లోని మొత్తం 34 గుంటల భూమిపై జాయింట్ సర్వే నిర్వహించి, ప్రభుత్వ రికార్డులు, ఎఫ్‌ఎమ్‌బీ స్కెచ్, భూ హద్దులు, ఆక్రమణల పరిస్థితిపై పూర్తి నివేదికను ప్రజల ముందుంచాలని రమణి మాల్యాల కోరారు. ప్రభుత్వ భూముల విషయంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలకు అవకాశం ఏర్పడుతుందని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ పడకూడదని ఆమె హెచ్చరించారు.

# ఎస్ఐఆర్-2026కు కాంగ్రెస్ హెల్ప్ డెస్క్‌లు

-కుత్బుల్లాపూర్, బహదూర్‌పల్లి డివిజన్‌లలో ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 16 (ప్రతినిధి):



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్--2026)లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ఈ మేరకు 286 కుత్బుల్లాపూర్ డివిజన్తో పాటు 294 బహదూర్‌పల్లి డివిజన్ హనుమాన్ ఆలయం పరిధిలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్--2026 హెల్ప్ డెస్క్‌లను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు సక్రమంగా నమోదు కావాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఓటర్లకు అవసరమైన సమాచారం అందించడం, దరఖాస్తుల నింపడంలో సహకరించడం, నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేయడం కోసం ఈ హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి పూర్తి సహకారం అందించాలని హన్మంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నిబంధనలకు అనుగుణంగా నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి







-మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

పాపన్నపేట, జూలై 16:(తెలంగాణ పత్రిక )

పేద ప్రజలకు అండగా ఉంటామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం పాపన్నపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఉచిత విద్యుత్,బస్సు ప్రయాణం,రైతులకు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యపడిందన్నారు. పది ఏండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇండ్లు,నేడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరాక ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజలకు అందిస్తున్నామన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,సర్పంచులు పావని గౌడ్,పద్మా రమేష్,శ్రీధర్,శేఖర్,ఏసు,శ్రీశైలం,నాయకులు ప్రభాకర్ రెడ్డి,మల్లప్ప,ఖలీమ్,గౌస్, కిష్టయ్య,శివయ్య,భూమన్న, బాబర్,సూఫీ తదితరులు ఉన్నారు.

# వడ్డెర సమాజానికి అండగా

-సమస్యల పరిష్కారానికి చిరునామాగా పిట్ల శ్రీధర్
-ఏడాది కాలంలో సేవా కార్యక్రమాలు, సంక్షేమ పోరాటాలు, సామాజిక ఉద్యమాలతో జాతీయ వడ్డెర సంఘానికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు
-ఎక్కడ కష్టం వచ్చినా అక్కడే వాలిపోతూ...
-ప్రతి వడ్డెర కుటుంబానికి భరోసాగా నిలిచిన జాతీయ అధ్యక్షుడు

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, ప్రతినిధి జూలై 16 :

ఒక నాయకుడి గొప్పతనం పదవిలో కాదు... ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో అండగా నిలబడటంలో ఉంటుంది. ఆ భావనతోనే గత ఏడాది కాలంగా జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ వడ్డెర సమాజానికి పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని సంఘ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు అభిప్రాయపడుతున్నారు. సమాజానికి చెందిన వ్యక్తిపై ఎక్కడ అన్యాయం జరిగినా, ప్రమాదం జరిగినా, భూ సమస్యలు తలెత్తినా, అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు ఎదురైనా, కార్మికుల ఉపాధికి ఆటంకాలు ఏర్పడినా, విద్యార్థులకు అవకాశాలు దూరమైనా, మహిళలకు సమస్యలు వచ్చినా... ఏ ప్రాంతం నుంచి సమాచారం అందినా వెంటనే స్పందిస్తూ బాధితులను పరామర్శించడం, స్థానిక నాయకులతో సమన్వయం చేసుకోవడం, అధికారులను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయడం వంటి చర్యలతో పిట్ల శ్రీధర్ ప్రత్యేక నాయకత్వాన్ని చాటుకున్నారు. గత ఏడాది కాలంలో జాతీయ వడ్డెర సంఘాన్ని కేవలం ఒక సామాజిక సంస్థగానే కాకుండా, వడ్డెర సమాజ హక్కుల కోసం నిరంతరం పోరాడే ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు ఆయన విస్తృత స్థాయిలో కృషి చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లోని వడ్డెర సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేస్తూ ప్రతి జిల్లాలో నాయకత్వాన్ని పెంపొందించడం, సమస్యలను వెంటనే గుర్తించి స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా సంఘానికి కొత్త ఊపును తీసుకొచ్చారు. జాతీయ వడ్డెర సంఘాన్ని దేశవ్యాప్తంగా విస్తరించడంలో రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్ పిట్ల శ్రీధర్‌కు ఎల్లవేళలా అండగా నిలుస్తూ సంఘ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రతి కార్యక్రమంలో ఇద్దరూ సమన్వయంతో ముందుకు సాగుతూ, జోడెడ్ల బండి మాదిరిగా సంఘాన్ని ముందుకు నడిపిస్తున్నారనే అభిప్రాయం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాసు రవితో పాటు అన్ని జిల్లాల అధ్యక్షులు, బాధ్యులు సమష్టిగా పనిచేస్తూ సంఘాన్ని గ్రామస్థాయికి విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సమాజానికి సేవ చేయడమే తన లక్ష్యమని భావిస్తూ ప్రతి రోజును ప్రజల మధ్యే గడిపిన పిట్ల శ్రీధర్, వడ్డెర కుటుంబాల్లో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందారు. ఒక గ్రామంలో జరిగిన చిన్న సంఘటన నుంచి రాష్ట్ర స్థాయిలో ఎదురయ్యే ప్రధాన సమస్యల వరకు ప్రతి అంశాన్ని వ్యక్తిగతంగా పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపేందుకు నిరంతరం శ్రమించారు. ఈ కారణంగానే వడ్డెర సమాజంలో జాతీయ వడ్డెర సంఘంపై విశ్వాసం గణనీయంగా పెరిగిందని సభ్యులు చెబుతున్నారు.

### సేవను ఉద్యమంగా... సంఘాన్ని శక్తిగా మార్చిన కార్యాచరణ

జాతీయ వడ్డెర సంఘం గత ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలు కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం కాలేదు. సమాజ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు సాగింది. జాతీయ స్థాయిలో సంఘానికి శాశ్వత గుర్తింపుగా నిలిచేలా సుమారు రూ.50 కోట్ల వ్యయంతో జాతీయ వడ్డెర సంఘ భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం విశేషంగా నిలిచింది. అదే సమయంలో



ఆంధ్రప్రదేశ్‌లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారు. సమాజానికి ప్రత్యేక సంక్షేమ విధానాలు రూపొందించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాలతో నిరంతరం చర్చలు కొనసాగించారు. ప్రతి జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి వేలాది మందిని సంఘంలో భాగస్వాములను చేశారు. డిజిటల్ సభ్యత్వ విధానాన్ని ప్రవేశపెట్టి ఆధునిక సాంకేతికతను సంఘ కార్యకలాపాల్లోకి తీసుకువచ్చారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల వరకూ సంఘాన్ని విస్తరించారు. మహిళా, యువజన, విద్యార్థి విభాగాలను బలోపేతం చేస్తూ ప్రతి వర్గానికి సంఘంలో ప్రాధాన్యం కల్పించారు. సంఘం చేపట్టిన ప్రతి కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్‌కు రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్ పూర్తి సహకారం అందించారని, ఇద్దరూ పరస్పర సమన్వయంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ నాయకులను, కార్యకర్తలను ఒకే తాటిపైకి తీసుకువచ్చారని సంఘ వర్గాలు చెబుతున్నాయి. అలాగే గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాసు రవి, జిల్లా అధ్యక్షులు, మండల, నియోజకవర్గ కమిటీలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయడంతో సంఘ కార్యక్రమాలు మరింత వేగంగా ప్రజల్లోకి వెళ్లాయని పేర్కొంటున్నారు.

### ఏడాది కాలంలో ప్రత్యేక గుర్తింపు పొందిన అంశాలు

-ఏ సమస్య వచ్చినా సంబంధిత ప్రాంతానికి చేరుకుని బాధిత కుటుంబాలకు నైతికంగా, సామాజికంగా అండగా నిలవడం.
-రాష్ట్రాల సరిహద్దులు దాటి వడ్డెర సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తూ సంఘాన్ని జాతీయ స్థాయిలో విస్తరించడం.
-విద్య, ఉపాధి, మహిళా సాధికారత, కార్మిక సంక్షేమం, సామాజిక న్యాయం అంశాలపై నిరంతర కార్యాచరణ కొనసాగించడం.

సంఘాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు పిట్ల శ్రీధర్ ప్రతి జిల్లాలో పర్యటిస్తూ స్థానిక నాయకులతో సమావేశాలు నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం, సంఘం తరఫున పరిష్కార మార్గాలు సూచించడం, అవసరమైతే ప్రభుత్వ అధికారులను వెంటనే కలవడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంచారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు నిరంతరం ఫాలోఅప్ చేయడం ఆయన పని తీరుకు నిదర్శనంగా నిలిచింది.

### విద్య, ఉపాధి, మహిళా సాధికారతకు ప్రాధాన్యం

వడ్డెర సమాజ అభివృద్ధికి విద్యే మూలాధారం అనే భావనతో పిట్ల శ్రీధర్ విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ విద్యా పథకాలపై అవగాహన కల్పించడం, ఉన్నత విద్య కోసం విద్యార్థులను ప్రోత్సహించడం, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలపై మార్గనిర్దేశం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. చదువుకు దూరమవుతున్న విద్యార్థులను గుర్తించి వారికి చేయూత అందించేందుకు సంఘం




ప్రత్యేకంగా పనిచేసింది.

యువత ఉపాధి అవకాశాల కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, స్వయం ఉపాధిపై అవగాహన సదస్సులు, ఉద్యోగ అవకాశాలపై మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించింది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం ఉపాధి పథకాలు, ప్రభుత్వ రుణాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ మహిళా విభాగాన్ని చైతన్యవంతం చేసింది. గ్రానైట్, క్రషర్, రాయి పరిశ్రమల్లో పనిచేసే వడ్డెర కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వారి ఉపాధి భద్రత కోసం పలుమార్లు అధికారులతో చర్చలు జరిపారు. సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ ప్రోత్సాహం అందేలా కృషి చేశారు. కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, ప్రభుత్వ పథకాల అమలుపై నిరంతరం ప్రభుత్వాలను కోరుతూ ఉద్యమాలు నిర్వహించారు.

### ప్రతి కుటుంబానికి అండగా...సమాజంలో కొత్త విశ్వాసాన్ని నింపిన నాయకత్వం

గత ఏడాది కాలంలో పిట్ల శ్రీధర్ నాయకత్వంలో జాతీయ వడ్డెర సంఘం సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం లభించింది. రక్తదాన శిబిరాలు, మొక్కల పంపిణీ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ప్రమాదాల్లో బాధిత కుటుంబాలకు పరామర్శ, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం, సామాజిక చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడ్డాయి. సమాజానికి చెందిన ప్రతి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు సంఘం అండగా ఉంటుందనే నమ్మకాన్ని కల్పించేలా కార్యక్రమాలు చేపట్టారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వడ్డెర నాయకులతో సమావేశాలు నిర్వహించి సమాజ హక్కుల సాధనకు ఉమ్మడి కార్యాచరణ రూపొందించారు. ప్రతి జిల్లాలో నెలకొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన చోట స్వయంగా హాజరై బాధితులకు భరోసా కల్పించారు. ప్రభుత్వాలతో చర్చలు, వినతిపత్రాలు, ఉద్యమాలు, సేవా కార్యక్రమాలు... ఇలా అన్ని రంగాల్లో సమాంతరంగా పనిచేస్తూ జాతీయ వడ్డెర సంఘాన్ని ప్రజలకు మరింత చేరువ చేశారు. వడ్డెర సమాజ అభ్యున్నతే లక్ష్యంగా, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే సంకల్పంతో పిట్ల శ్రీధర్ గత ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలు సమాజంలో కొత్త ఆశలను నింపాయని, సేవ, సంక్షేమం, హక్కుల సాధన, సామాజిక న్యాయం అనే నాలుగు సూత్రాలతో ఆయన ముందుకు సాగుతున్న తీరు జాతీయ వడ్డెర సంఘానికి కొత్త గుర్తింపును తీసుకొచ్చిందని సంఘ నాయకులు, సభ్యులు పేర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో కూడా విద్య, ఉపాధి, కార్మిక సంక్షేమం, మహిళా సాధికారత, యువత అభివృద్ధి, ప్రభుత్వ పథకాల సాధన, వడ్డెర సమాజ హక్కుల పరిరక్షణ దిశగా మరింత విస్తృత స్థాయిలో కార్యక్రమాలు కొనసాగించేందుకు సంఘం సిద్ధమవుతోందని వారు వెల్లడిస్తున్నారు. పిట్ల శ్రీధర్ నాయకత్వానికి రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్ బలమైన అండగా నిలుస్తూ, సంఘ విస్తరణ, సేవా కార్యక్రమాలు, ప్రభుత్వాలతో సమన్వయం, సమాజ సమస్యల పరిష్కారంలో భుజం భుజం కలిపి పనిచేస్తున్నారని నాయకులు తెలిపారు. జోడెడ్ల బండి లాగా ఇద్దరూ కలిసి జాతీయ వడ్డెర సంఘాన్ని ముందుకు నడిపిస్తుండగా, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాసు రవితో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా అన్ని జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయడం వల్లే సంఘం ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందని వారు పేర్కొన్నారు.



## అర్హులకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం



తానూర్:16జూలై:(తెలంగాణ పత్రిక)

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించడమే అధికారుల బాధ్యత, అని ట్రైని డిప్యూటీ కలెక్టర్ రాకేష్ అన్నారు. తానూర్,ఉమ్రి(కే) గ్రామాల్లో లో"సర్"సహాయ కేంద్రాన్ని ట్రైని డిప్యూటీ కలెక్టర్ రాకేష్ గురువారం తనిఖీ చేశారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, సందేహాల నమోదు, పరిష్కార ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని, రోజువారీగా వచ్చిన ఫిర్యాదులను ఆన్ లైన్ లో నమోదు చేయాలని బి ఎల్ ఓ లకు సూచించారు.

## 'సర్' గడువు 10 రోజులు పొడిగింపు స్వాగతించదగ్గ నిర్ణయం: పొలాస నరేందర్

-ప్రతి అర్హ ఓటరు అవకాశాన్ని వినియోగించుకోవాలి..
ఒక్క ఓటు కూడా తప్పిపోకూడదన్న

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 16, తెలంగాణ పత్రిక



తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం 10 రోజులు పొడిగిస్తూ కొత్త షెడ్యూల్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్‌చార్జి పొలాస నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ప్రకటించిన కొత్త షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 3 వరకు ఎన్యూమరేషన్ ఫారాలు స్వీకరిస్తారని, ఆగస్టు 10న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తారని, ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారని, అక్టోబర్ 10 నాటికి వాటి పరిష్కారం పూర్తి చేసి, అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తారని పేర్కొన్నారు. పొడిగించిన గడువును నిరక్షరాస్యులు, వలస కార్మికులు, ఇంటికి తాళం వేసి ఉండే (డోర్‌లాక్) ఓటర్లు సహా ప్రతి అర్హ ఓటరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేసి ఒక్క అర్హ ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు, యువత కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న పొలాస నరేందర్, గ్రామ గ్రామాన బీసీ సాధికారిత సంఘాల నాయకులు అప్రమత్తంగా పనిచేసి ప్రతి అర్హ ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 'సే నో టు డ్రగ్స్... ఎస్ టు ఎ బిగ్ లైఫ్' పోస్టర్ విడుదల

-యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గిత్నే



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 16, తెలంగాణ పత్రిక

ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ మారుపాక హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "సే నో టు డ్రగ్స్... ఎస్ టు ఎ బిగ్ లైఫ్" అవగాహన పోస్టర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే విడుదల చేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. "డ్రగ్స్‌కు నో... జీవితానికి ఎస్..." అనే సందేశాన్ని ప్రతి యువకుడు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్న ఆయన, యువత మంచి మార్గంలో నడుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరో నెట్‌వర్క్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్ గౌడ్, రాచర్ల గొల్లపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు గడ్డమీద సాయి చందు, అందే దేవచంద్రం, గుర్రాల రాజశేఖర్ రెడ్డి, జై భీమ్ యూత్ ప్రధాన కార్యదర్శి మిడిదొడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# ప్రతి విద్యార్థి లక్ష్యం చేరుకోవాలి





**-ఆటలు ఆడుతూ చదువులోనూ రాణించాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-మర్రిపల్లి కేజీబీవీ విద్యార్థినులకు యూనిఫాంల పంపిణీ**
**-ఆహార పదార్థాల నాణ్యత, విద్యాలయ నిర్వహణపై క్షుణ్ణ పరిశీలన**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 16, తెలంగాణ పత్రిక

ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.వేములవాడ రూరల్ మండలం మర్రి పల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో గురువారం నిర్వహించిన యూనిఫాంల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు యూనిఫాంలను అందజేశారు. అనంతరం విద్యాలయంలోని స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ బియ్యం, కూరగాయలు, పండ్లు, నెయ్యి తదితర ఆహార పదార్థాల నాణ్యతతో పాటు గడువు తేదీలను తనిఖీ చేశారు. మెనూ చార్ట్‌ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఈ విద్యాలయంలో చదివి ఉన్నత విద్యను అభ్యసిస్తూ వివిధ రంగాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి అనుగుణంగా కృషి చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రవేశం కోసం ఎంతో మంది పోటీ పడతారని, అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని చెప్పారు. ప్రతిరోజూ ఆటలు ఆడుతూ శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు చదువులోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. చదువును మధ్యలో మానేయకుండా ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారతకు విద్య ఎంతో ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, విద్యార్థుల యూనిఫాంలను మహిళా సంఘాల సభ్యులతో కుట్టించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి రెసిడెన్షియల్ విద్యాలయాన్ని పర్యవేక్షించేందుకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు తరచూ తనిఖీలు నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలిస్తారని వివరించారు.విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించిన కలెక్టర్, అందరికీ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ అబూబాకర్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో రాజన్న సిరిసిల్ల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ ఆంజెలా అల్ఫ్రెడ్

**-కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ**
**-సిబ్బందికి కీలక సూచనల్ను**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 16, తెలంగాణ పత్రిక



జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలో అగ్రభాగంలో నిలిపేలా వైద్య సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఆంజెలా అల్ఫ్రెడ్ పిలుపునిచ్చారు.గురువారం కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నాగేంద్రబాబు, జిల్లా ప్రోగ్రామ్ అధికారులతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో సిజేరియన్ ప్రసవాల శాతం అధికంగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె, గర్భిణుల సమావేశాల్లో సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భధారణ సమయంలో యోగా శిక్షణ అందించడంతో పాటు, ముఖ్యంగా తొలి గర్భిణుల కుటుంబ సభ్యులకు కూడా నార్మల్ డెలివరీ ప్రాముఖ్యత వివరించాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే ఉచిత మందులు, వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హెచ్‌పీవీ (హ్యూమ) వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని డాక్టర్ ఆంజెలా అల్ఫ్రెడ్ తెలిపారు. ప్రస్తుతం 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు ఈ టీకా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాక్సిన్‌పై ఉన్న అపోహలను విడనాడి, ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు అర్హులైన బాలికలు తప్పనిసరిగా టీకా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నాగేంద్రబాబు, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సంపత్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నయీమ్, కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సురేష్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆరాధ్య దైవం జగదాంబ

**-సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

మెదక్ జిల్లాచిన్నశంకరంపేట (తెలంగాణ పత్రిక) జులై 16





చిన్న శంకరంపేట మండలం కొర్విపల్లి తండాలో జగదాంబ--సేవాలాల్ ఆలయ నిర్మాణానికి గురువారం వైభవంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మైనంపల్లి హనుమంతరావు తన సొంత నిధుల నుంచి రూ.60 లక్షల వ్యయంతో ఈ ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణం పూర్తయిన తరువాత కొర్విపల్లి తండా ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా, లంబాడీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలవనుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గిరిజనభక్తులు, ప్రజాప్రతినిధులు హాజరై భూమిపూజ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజిరెడ్డి మాట్లాడుతూ, 2004 నుంచి మైనంపల్లి హనుమంతరావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మెదక్ జిల్లాలో పలు దేవాలయాల నిర్మాణానికి సహకరించడమే కాకుండా విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక వసతుల కల్పనలో విశేష కృషి చేశారని కొనియాడారు. నియోజకవర్గాల పరిధిలోని అనేక గ్రామాల్లో బోరుబావులు తవ్వించి తాగునీటి సమస్య పరిష్కారానికి తోడ్పడ్డారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు హలవత్ మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజిరెడ్డి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవులగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి రమణ. యాదవరావు. సానా సత్యనారాయణ. మేడి గణేష్. ముత్తుగళ్ళ రామచంద్రం వడ్ల శ్రీనివాస్. ఉదయ్ కొర్విపల్లి సర్పంచ్ పుల్లారావు, చందంపేట సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కోసం భవనాల పరిశీలన

**-అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్న్**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 16, తెలంగాణ పత్రిక

రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కోసం జిల్లాలోని పలు భవనాలను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం వేళలో సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కింద అల్పాహారం, పాలు అందించే కార్యక్రమంలో భాగంగా ఆహార పదార్థాలు సిద్ధం చేసేందుకు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లోని పలు భవనాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (హెచ్ కే ఎం సీ ఎఫ్) బాధ్యులు గురువారం పరిశీలించారు. పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం కీలక లేఖ

**-ప్రత్యేక ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ విడుదల**

కొత్తగూడెం, జూలై 16: (తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించి భారత ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం లేఖ పంపింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌వోలు) ద్వారా ఇంటింటి సర్వే కార్యక్రమం జూలై 26 వరకు కొనసాగనుంది. అనంతరం జూలై 26 నుంచి ఆగస్టు 3 వరకు వివరాల హేతుబద్ధీకరణ, ఫోటోల జతచేయడం చేపడతారు. ఆగస్టు 4న రాజకీయ పార్టీలకు ముసాయిదా ఓటరు జాబితాను అందజేయనుండగా, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురించనున్నారు. ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 9 నుంచి 22 వరకు వాటిని పరిశీలించి పరిష్కరిస్తారు. అనంతరం సెప్టెంబర్ 30న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఈ సవరించిన షెడ్యూల్‌ను అన్ని రాజకీయ పార్టీలు గమనించి, ఓటరు జాబితాల సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం కోరింది.

## దమ్మపేట ఆధునిక గ్రంథాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**-ఎమ్మెల్యే జారె ఇచ్చిన హామీ నెరవేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన దమ్మపేట పట్ట భద్రులు**




తెలంగాణ పత్రిక దమ్మపేట, న్యూస్, జూలై 16

దమ్మపేట ఆధునిక గ్రంథాలయ భవన పునర్నిర్మాణానికి అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మరియు కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరీ తో కలిసి దమ్మపేట మండల కేంద్రంలో షాదీఖానా ప్రక్కన గల ప్రదేశంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు శంకుస్థాపన చేయనున్న సందర్భంలో దమ్మపేట పట్ట భద్రులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు ఇచ్చిన వినతిని మన్నించి మండల కేంద్రంలో ఆధునిక గ్రంథాలయం అత్యాధునిక వసతులతో పునర్నిర్మాణం చేస్తానన్న హామీని నెరవేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు చదివే ప్రదేశాలు మాత్రమే కావు అని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే గొప్ప వేదికలు అని. నేటి డిజిటల్ యుగంలో ఇవి నైపుణ్యాభివృద్ధికి, ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు మరియు సమాచార సేకరణకు అత్యంత ఉపయోగకరంగా ఉంటాయి అని దమ్మపేట పట్టభద్రుల ముఖ్యులు గట్ల నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంకు దమ్మపేట మండల వ్యాప్తంగా ఉన్న పట్టభద్రులు పార్టీలకు అతీతంగా పాల్గొనాలి అని పిలుపునిచ్చారు.

## సిరిసిల్ల--హైదరాబాద్‌కు అదనపు బస్సులు నడపాలి: టీఆర్ఎస్వీ డిమాండ్

**-డిపో మేనేజర్‌కు వినతిపత్రం.. స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు: కంచర్ల రవి గౌడ్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 16, తెలంగాణ పత్రిక



సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు వెంటనే అదనపు ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాశ్‌రావుకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, సిరిసిల్ల--హైదరాబాద్ బస్సుల కొరతపై పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. సిరిసిల్ల ప్రజల ప్రయాణ ఇబ్బందులను గుర్తించి వెంటనే అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు నేరుగా వెళ్లే బస్సుల సంఖ్య తక్కువగా ఉండటంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వేములవాడ నుంచి వచ్చే బస్సులు అక్కడికే పూర్తిగా నిండిపోవడంతో సిరిసిల్లలో ఎక్కే ప్రయాణికులకు సీట్లు దొరకడం లేదని పేర్కొన్నారు.ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సిరిసిల్ల డిపో నుంచి హైదరాబాద్‌కు ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అదనపు ప్రత్యేక బస్సు సర్వీసులను వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజల సమస్యను పరిష్కరించి అదనపు బస్సులను ఏర్పాటు చేయకపోతే టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టేందుకు కూడా సిద్ధమని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, మల్యాల ప్రవీణ్, శివ, శశి, అనిరుద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త ఆకుల దినేష్**

ముధోల్:16జూలై(తెలంగాణ పత్రిక)



ప్రస్తుత వానకాలంలో ఎల్ నినో ప్రభావంతో సాధారణ వర్షపాతం కన్నా తక్కువగా మోతాదు లో నమోదయిందని రైతులు సాగు చేస్తున్న పంటల తెగుళ్ల నివారణపై అప్రమత్తంగా ఉండాలని ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఆకుల దినేష్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు కురువక పంట పొలాల్లో తేమ తగ్గి అధిక ఉష్ణోగ్రతల వల్ల సోయా చిక్కుడు, పత్తి, పంట ఎదుగుదల మందగించి చీడపీడల ఉధృతి అవకాశం ఉందన్నారు. సోయా చిక్కుడు లో కాండంతో ఈగ, ఆగుతిని గొంగళి పురుగులు, కంది పంటలు రసం పీల్చే పురుగులు, పత్తి పంటలు పచ్చ దోమ, తామర పురుగులు, పెనుబంక, తెల్ల దోమ లాంటి పురుగుల ఉధృతి అధికంగా కనిపించే అవకాశం ఉందన్నారు. 30 - 35 సెంటిగ్రేట్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత, తేమ ఒత్తిడి ఉన్నప్పుడు శిలీంద్రం వల్ల సోయా పంటలు వేరుకొల్లు వ్యాధి ఎక్కువగా వ్యాపిస్తుందన్నారు.ఈ వ్యాధి నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 50 డబ్ల్యూ.పీ. 3 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్కల వేర్ల చుట్టూ డ్రెంచింగ్ చేయాలన్నారు. సోయాచిక్కుడు పంటలో కాండం తొలుచు ఈగ నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.8% ఎస్.ఎల్. 1 మి.లీ. లేదా బీటా-సైఫూత్రిన్ 8.49 శాతం ఇమిడాక్లోప్రిడ్ 19.81 శాతం ఓ.డి.1 మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి గమనించిన వెంటనే ఇమిడాక్లోప్రిడ్ 17.8 శాతం ఎస్.ఎల్.ను 1:20 నిష్పత్తిలో కాండం పూత చేయాలని, అవసరమైతే ఫ్లోనికామిడ్ 50 శాతం డబ్ల్యూ.జి. 0.4 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. అదేవిధంగా, నేలలో తేమను సంరక్షించేందుకు అంతరకృషి నిర్వహించి కలుపు మొక్కలను పూర్తిగా తొలగించాలని, వర్షాభావ ఒత్తిడిని తగ్గించేందుకు 19:19:19 లేదా 13:0:45 వంటి నీటిలో కరిగే ఎరువులను ఆకులపై పిచికారీ చేయడం ద్వారా పంటల ఎదుగుదలకు తోడ్పాటు అందించవచ్చని సూచించారు. రైతులు వర్షపాతం తక్కువ ఉండడంతో పంటల పై చీడపీడల నివారణ, పలు సలహాలు, సూచనలకు వ్యవసాయ అధికారులకు సంప్రదించాలని కోరారు

## జిల్లాలో బ్లాక్ స్పాట్ల పరిశీలన.. రహదారి భద్రత చర్యలు వేగవంతం చేయాలి

**-ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు జిల్లా రహదారి భద్రత కమిటీ సూచనలు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 16, తెలంగాణ పత్రిక







జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రహదారి భద్రత కమిటీ సభ్యులు గురువారం జిల్లాలోని పలు ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) పరిశీలించి, రహదారి ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు.ఈ పరిశీలనలో జిల్లా రవాణా అధికారి డి. శ్రీనివాస్, ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతయ్య, వేములవాడ ఆర్‌అండ్‌బీ డీఈ, ట్రాఫిక్ ఎస్ఐ ఎస్. రాజు, ఎస్ఐ జ్యోతి, ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్ పాల్గొన్నారు.పరిశీలించిన ప్రాంతాల్లో అవసరమైన రహదారి భద్రతా చర్యలను అధికారులు సూచించారు.

**సూచించిన ప్రధాన చర్యలు**

1:శాతరాజ్‌పల్లి ఎస్-కర్వ్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, రోడ్డు సూచికలు, రోడ్ స్టడ్స్, వేగ పరిమితి బోర్డులు ఏర్పాటు చేయాలి.
2:వట్టెమ్మల గ్రామం వద్ద రంబుల్ స్ట్రిప్స్, రోడ్డు సూచికలు, రోడ్ స్టడ్స్ ఏర్పాటు చేయాలి.
3:ఫజిల్‌నగర్ ఎస్-కర్వ్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, క్రాష్ బ్యారియర్లు ఏర్పాటు చేయాలి.
4:గూడెం ఎంట్రీ వద్ద రంబుల్ స్ట్రిప్స్, రోడ్డు సూచికలు, క్రాష్ బ్యారియర్లు ఏర్పాటు చేయాలి.
5:గూడెం గ్రామ టర్నింగ్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, క్రాష్ బ్యారియర్లు, రోడ్ స్టడ్స్ ఏర్పాటు చేయాలి.
6:రామరెడ్డిపల్లి వై-జంక్షన్ వద్ద హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలి.
7:నామాపూర్ టీ-జంక్షన్ వద్ద టీ-జంక్షన్ హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, రోడ్డు సూచికలు ఏర్పాటు చేయాలి.
8:తెల్లుమద్ది వై-జంక్షన్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, హైమాస్ట్ లైట్లు, రోడ్ స్టడ్స్ ఏర్పాటు చేయాలి.
9:సిరిసిల్ల--సిద్ధిపేట ప్రధాన రహదారిలోని నేరెళ్ల గ్రామం వద్ద రంబుల్ స్ట్రిప్స్, రోడ్డు సూచికలు ఏర్పాటు చేయాలి.
10:బద్దినపల్లి చౌరస్తా వద్ద అన్ని దిశల నుంచి వచ్చే వాహనాల కోసం రంబుల్ స్ట్రిప్స్‌తో పాటు అవసరమైన రహదారి భద్రతా సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా రహదారి భద్రత కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో గుర్తించిన అన్ని బ్లాక్ స్పాట్లలో అత్యవసరంగా భద్రతా చర్యలు చేపట్టి రహదారి ప్రమాదాలను తగ్గించేలా ఆర్‌అండ్‌బీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఉచిత ఆరోగ్య శిబిరం

**-లయన్స్ జనరల్ హాస్పిటల్ బోధన్ వారి ఆధ్వర్యంలో.**

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 16.





కోటగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో లయన్స్ జనరల్ హాస్పిటల్ బోధన్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు . ఈ శిబిరంలో 200 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. లయన్స్ ఇంటర్నేషనల్ కంటి ఆసుపత్రి వారిచే 80 మందికి డాక్టర్ విజయ్ కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం సందర్భంగా స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ మాట్లాడుతూ బోధన్ నందు లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నూతనంగా జనరల్ ఆస్పత్రిని ప్రారంభించడం జరిగిందన్నారు. కార్పొరేటర్ హాస్పటల్ దీటుగా లైన్స్ జనరల్ ఆసుపత్రి వారు వైద్యం అందించటం జరుగుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వైద్యం కొరకు లైన్స్ హాస్పిటల్ నందు వైద్యం చేసుకోనీ ఆరోగ్య సమస్యల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ లైన్స్ క్లబ్ భవానీ సభ్యులు పళ్లెంపాటి శ్రీధర్ తన్నీరు సుబ్బారావు వెంకటేశ్వరరావు ఎం. సాయిబాబా కోటగిరి లైన్స్ క్లబ్ సభ్యులు నార్ల సాయి శ్రీనివాస్ జానకిరామ్ హనుమంతరావు అధికారులు... తహసిల్దార్ గంగాధర్ ఎంపీడీవో విష్ణు ఎస్సై శ్రీనివాస్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి బోధన్ లైన్స్ జనరల్ వైద్యులు విక్రమ్ యశస్వి కంటి వైద్యుడు అజయ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో అమానుషం.. ఆస్పత్రిలోనే నిల్చున్న చోట ప్రసవం!

**-వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో నవజాత శిశువు నేలపై పడిందంటూ ఆగ్రహం..**
**-బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బంజారా పోరాట సమితి డిమాండ్**





భద్రాద్రి కొత్తగూడెం, జూలై 16: (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని రామవరం మాతా--శిశు ఆరోగ్య కేంద్రంలో చోటుచేసుకున్న ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోత్ దుర్గాప్రసాద్ మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ, ములకలపల్లి మండలానికి చెందిన ఓ గర్భిణి తీవ్రమైన పురిటి నొప్పులతో ఆస్పత్రికి వచ్చినప్పటికీ వైద్యులు, నర్సులు సకాలంలో స్పందించకపోవడం వల్ల ఆమె నిల్చున్న చోటే ప్రసవించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ప్రసవ సమయంలో నవజాత శిశువు నేలపై పడిపోవడంతో తీవ్ర గాయాలపాలై ఐసీయూకు తరలించాల్సి వచ్చిందని తెలిపారు. పక్కనే ఉన్న మహిళలు గట్టిగా కేకలు వేయడంతోనే నర్సులు నిదానంగా వచ్చి శిశువును తీసుకెళ్లారని, అనంతరం ఘటనపై ప్రశ్నించిన స్థానికులతో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. గిరిజనులు అధికంగా నివసించే ఏజెన్సీ జిల్లాలో పేద ప్రజలకు కనీస వైద్య సేవలు కూడా అందకపోవడం అత్యంత బాధాకరమని దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిన వైద్యులు, నర్సులు మరియు సంబంధిత సిబ్బందిపై జిల్లా అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఈనెల 18న పరిశీలించనున్న సిపిఎం బృందం

**-18వ తేదీన రాష్ట్రంలోని ప్రాజెక్టులను పరిశీలించనున్న సిపిఎం బృందం**
**-కాళేశ్వరం ప్రాజెక్టు పై అఖిల పక్షాలతో సమావేశం ఏర్పాటు చేయాలి**
**-పరస్పర ఆరోపణలు మానుకొని ప్రజాప్రయోజనాలపై దృష్టి పెట్టండి**
**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి**



మిర్యాలగూడ ప్రతినిధి//జూలై16:(తెలంగాణ పత్రిక):-

ఈనెల 18వ తేదీన రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను సిపిఎం బృందం పరిశీలించ ఉన్నదని అందులో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టును సైతం పరిశీలించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వ ప్రతిపక్షాల మధ్య ఆరోపణ పరంపరలు జరగడం సరికాదని దీనికి ఆ ప్రాజెక్టుకు అఖిలపక్షంతో సహా టెక్నికల్ నిపుణులు ఇంజనీర్ను తీసుకువెళ్లి వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రజలు సాగు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని బోర్లు, చెరువులు కుంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మెట్ట పంటలు ఎండిపోతున్నాయని జీవనధులైన గోదావరి కృష్ణ నదులలో నీటి లభ్యతను అంచనా వేసి ప్రజలకు తోడ్పడాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు టీఎంసీలు వరకే నీటిని లిఫ్టుల ద్వారా ఎల్లం పెల్లి ప్రాజెక్టుకు మళ్లించ వచ్చని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులకు ప్రత్యామ్నాయని గా మార్గాలను అన్వేషించాలని కోరారు. ఈ విషయంలో సిడబ్ల్యుసి పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రతి నీటి బొ ట్టును కాపాడుకోవాలని ఆయన కోరారు. భారీ ప్రాజెక్టులు చేపట్టే సమయంలో సలహాలు తీసుకోవాలని ఏకపక్ష నిర్ణయాలు సరైనవి కావని విమర్శించారు. 2008లో 32వేల కోట్ల తో చేపట్టిన ప్రాజెక్టుకు నాటు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అట్టి ప్రాజెక్టుకు 35 వేల 500కోట్లకు ఫైనల్ చేసినట్టు తెలిపారు. అటు తర్వాత ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 82 వేల కోట్లకు డిజైన్ చేశారని తెలిపారు. దీనికిగాను పనుల మీద పన్నులు వేసి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ప్రాజెక్ట్ పై సమగ్ర అధ్యయనం చేసి ప్రజల అవసరాలక గుణంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, పట్టణ కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, సిఐటియు నాయకులు తిరుపతి రామ్మూర్తి, ముత్యాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యవంతంగా తయారు చేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 16 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం నిర్మల్ పట్టణంలోని స్కంద ఔట్ ఫిట్ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దుస్తుల తయారీకి సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే దుస్తులు నాణ్యవంతంగా ఉండాలని పేర్కొన్నారు. సమయానికి యూనిఫాంలు తయారు చేసి విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూముల సర్వే, రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 16 (తెలంగాణ పత్రిక)

భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం భైంసా మండలం బాబుల్ గావ్ గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మ్యాపులు లేని గ్రామాలకు మ్యాపులు తయారు చేసేందుకు చేపట్టిన సర్వేను పారదర్శకంగా చేపట్టాలన్నారు. రీ సర్వేకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో అత్యాధునిక సాంకేతికత వినియోగించి రీ సర్వే ప్రక్రియ చేపట్టిందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను మొత్తాన్ని గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులతో మాట్లాడుతూ, రైతులందరూ ఆయిల్ ఫామ్ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు వస్తాయని అన్నారు. వాతావరణ పరిస్థితులు, నీటిలభ్యత, వర్షాలను బట్టి పంటలు సాగు చేయాలన్నారు. పంట మార్పిడి విధానాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏడి ల్యాండ్ సర్వే ల్యాండ్ రికార్డ్ నరసింహ మూర్తి, తహసిల్దార్ శశి భూషణ్, గ్రామ సర్పంచ్ అనసూయ మహేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దీరావత్ తండాలో వన మహోత్సవం, సీత్లా పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 16:(తెలంగాణ పత్రిక):-





నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం దీరావత్ తండా గ్రామ పంచాయతీలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమం మరియు సీత్లా పండుగ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాలని, భావితరాలకు పచ్చని తెలంగాణను అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీత్లా పండుగ వేడుకల్లో పాల్గొని గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను పరిరక్షించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వారి సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు బాధ్యతగా వ్యవహరించాలి






-సర్ అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 16:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మిర్యాలగూడ పట్టణ గ్రంథాలయంలో ప్రోగ్రెసివ్ ఫోరం--జన విజ్ఞాన వేదిక మరియు మరో గ్రంథాలయ ఉద్యమం వారు సంయుక్త ఆధ్వర్యంలో "ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర"మరియు "ఓటర్ల జాబితా సవరణలో ఎదురయ్యే సవాళ్లు"అనే అంశాలపై నిర్వహించిన సర్ అవగాహన సదస్సు కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు మిర్యాలగూడ ఆర్టీవో రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహ్మద్ రియాజ్ మరియు సామాజిక విశ్లేషకులు, విద్యావేత్త రమేష్ పట్నాయక్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర, ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల జాబితా సవరణలో ఎదురయ్యే సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు చైతన్యవం తంగా, బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అన్నా రు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు తప్పనిస రిగా నమోదు కావడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాబితా రూపొందేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి సదస్సులు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిర క్షణలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అత్యంత కీలకమ ని, ఓటు హక్కు వినియోగం ద్వారా బలమైన ప్రజా స్వామ్య నిర్మాణానికి అందరూ తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ప్రతినిధులు, మేధావులు, గ్రంథాలయ ఉద్యమకా రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

-మృతుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న వెంగంపేట

గూడూరు మండల ప్రతినిధి:- జూలై 16.

(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని వెంగంపేట గ్రామ పంచాయితీలో, ఏదేని కారణంవల్ల ఏ కుటుంబంలోనైనా ఒక సభ్యుడిని కోల్పోతే, ఆ కుటుంబానికి ఉండే బాధ వర్ణనాతీతం. ఆ సున్నితసమయంలో అంత్యక్రియల నిర్వహణ ఖర్చులను మేమే భరిస్తామంటూ.. గ్రామంలోని ప్రతికుటుంబం గత పది సంవత్సరాల నుండి ముందుకువచ్చి, ఆర్థికంగా అండదండగ నిలుస్తుండడం గ్రామ ప్రజల ఐక్యతకు, బాధ్యతకు, సేవాభావానికి నిదర్శనం. అదే స్ఫూర్తితో గ్రామానికి చెందిన యాదవసంఘం అధ్యక్షుడు నానబాల రమేష్ తల్లి, నానబాల నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందగ, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఇరవైఆరు వేలఐదు



వందల రూపాయలు ఆర్థిక సహాయం గ్రామ సర్పంచ్ గుగులోత్ జవహర్ చేతులమీదుగా అందించారు. ఆర్థిక సహాయం అందించినవారి లో గ్రామ పెద్దలు కుందూరు శోభన్ రెడ్డి, ఉపసర్పంచ్ కట్ల భవానివిష్ణు, మాజీ సర్పంచ్ జరుపుల ఈర్య, మాజీ ఉప సర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, వార్డ్ సభ్యులు గంద్రకోట ఉపేంద్ర మల్లేష్, బానోత్ రవి కుమార్, పత్రి జ్యోతిరమేష్, కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు బొడ్డు సూర్యనారాయణ, మాజీ కో ఆప్షన్ ఘాటిరెడ్డి రాఘవ రెడ్డి, కట్ల వెంకట్ రెడ్డి, ఎర్రబోతుల యాదగిరి, నానబాల సాయిలు, గుగులోతు సురేందర్, గుగులోతు మంగిలాల్, గంద్రకోట కుమార్, గుగులోతు రమేష్, కందుకూరి వీరచారీ, మల్యాల సూరయ్య, జరుపుల బిక్కు, జరుపుల లింగన్న, గంధం వెంకన్న, గంధం ఐలయ్య, బొబ్బల యాకయ్య, తొగారి రామారావు, మల్యాల అబ్బయ్య, కట్ల అంజయ్య, తాడురు భూపాల్ రెడ్డి, చీనూరి వెంకటయ్య, ఆదొండ సాయిలు, ఆదొండ యాకస్వామి, గుగులోతు ఈర్య, రాజు, గుగులోతు సూక్య, రాజు, గుండెబోయిన రాజాలు, నార్లపురం కిరణ్ కుమార్, బొడ్డు సంతోష్, జరుపుల స్వామి, బద్దుల వెంకటయ్య, జాటోత్ మంజ్య, జరుపుల భావుసింగ్, పర్వతపు కాళేశ్వర్, పిట్టల సాంబయ్య, పిట్టల శ్రీనివాస్, పోగులకొండ సమ్మయ్య, పాల్థియా సోమ్లా, గంద్రకోట రమేష్, పోగులకొండ రాములు, పోగులకొండ ఎల్లయ్యలు ఉన్నారు.

# వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు

-20న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి.

-రాష్ట్ర కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ

మిర్యాలగూడ ప్రతినిధి //జులై 16:(తెలంగాణ పత్రిక):-

భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని సి ఎస్ సి హెల్త్ టెస్టులు ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే జిల్లా కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మిర్యాలగూడ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణ కార్మికుల అడ్డ వద్ద కలెక్టరేట్లో ఈనెల 20న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్విత, పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం




కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. సిఎస్ సి హెల్త్ కేర్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు. అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 750 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్ట పరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించి తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 13 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు అపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు కేశవులు మిర్యాలగూడ అధ్యక్షులు వల్లాల రవి నాయకులు మల్లయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతమ్ రెడ్డి సిఐటియు నాయకులు రామ్మూర్తి లక్ష్మీనారాయణ సోమయ్య పాష వెంకట రాములు రామచంద్రు మంద రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరుణ దేవుడ ..కరుణించు

-అక్షర పాఠశాల విద్యార్థుల ప్రార్థనలు

ముధోల్:16జూలై(తెలంగాణ పత్రిక)

వరుణ దేవుడ.. కరుణించు అంటూ మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాల విద్యార్థులు బుధవారం ఆకాశం వైపు చూస్తూ అద్భుత ప్రదర్శన చేశారు. ఈయేడు వర్షాకాలం సీజన్ ముందుగా వర్షాలు కురవడంతో రైతులు పంట పొలాల్లో విత్తనాలను వితుకున్నారు. గత 20 రోజుల నుండి వర్షాలు కురువక పోవడంతో విత్తనాలు



ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన చెందుతున్నారు.దీంతో అక్షర పాఠశాల విద్యార్థులు వర్షం కురవాలని వరుణ దేవునికి పూజలు,పాటలు, నటన ద్వారా రైతులను ఆదుకోవాలని ఆకాశం వైపు చూస్తూ వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని వేడుకున్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**-పంటలు ఎండుతున్న నిజాంసాగర్ నీటిని వదలరా**
**-మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 16.

కోటగిరి మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద రైతుల మహా ధర్నా కార్యక్రమాన్ని టిఆర్ఎస్ నాయకులు చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరైన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చ లేదని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కోటగిరి మండల కేంద్రంలో రైతుల మహ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ....రైతు భరోసా కల్పిస్తానన్న ప్రభుత్వం ఇప్పటివరకు కల్పించలేదని నాయకులు గుర్తు చేశారు. నిజాంసాగర్ కాలువ నీళ్లు రైతులకు అందే విధంగా ధర్నాలు చేపడతామని టిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. రైతు పొలాలు ఎండిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. 5.6 టీఎంసీలు సాగర్ లో ఉన్న నీటిని విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏర్పడ్డ నుంచి



ఆరోగ్యారెంటీలు పథకాలు ఎటు వెళ్ళాయని మండి పడ్డారు. సాగర్ నీటిని విడుదల చేసేవరకు ఆందోళన రైతుల మహాధర్నాలను చేపడతామని హెచ్చరించారు. పంటలు ఎండిపోతున్న ఒక దిక్కు నీళ్లు అందక వర్షాలు రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. బాన్సువాడ ఇన్చార్జి బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాజిరెడ్డి మాట్లాడుతూ... గత పది సంవత్సరాలు నుండి మన ప్రభుత్వమే రైతులకు మేలు చేసిందన్నారు. కెసిఆర్ హయంలోని రైతులకు సంక్షేమ పథకాలు వ్యవసాయ పనిముట్లు అందించారన్నారు . బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతు భరోసా రైతు బీమా వంటి కార్యక్రమం నిర్వహించిందన్నారు .ఈ గొప్పతనం అంత కెసిఆర్ కే దక్కిందన్నారు.ప్రజలు మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారన్నారు. రైతుల సంక్షేమ పథకాలను నిర్వహించిన ఘనత కెసిఆర్ ది అని తెలియజేశారు. కేసీఆర్ లోని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి సంక్షేమ కార్యక్రమాలు ఎటు వెళ్లే అని తెలియజేశారు అదే విధంగా కేసీఆర్ యొక్క గొప్పతనం అని బాజిరెడ్డి తెలిపారు రైతు భరోసా రైతు బీమా పింఛన్లు వితంతు పింఛన్లు ఈ యొక్క కార్యక్రమం బి ఆర్ఎస్ ప్రభుత్వమే నిర్వహించిందని బాన్సువాడ ఇంచార్జ్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలియజేశారు కెసిఆర్ ఏ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ విజయాన్ని ఎవరు ఆపరని బాజీ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లేపల్లి శ్రీనివాసరావు తెల్ల రవికుమార్ మోరే కిషన్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు నజీర్ గంగా ప్రసాద్ గౌడ్ మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాకవి కాళోజీ వర్ధంతి

**-లెక్చరర్ఉమాశేషారావు**

కామారెడ్డి ,జూలై 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )

ఆయన తెలంగాణ తొలి పొద్దు , తెలంగాణ కాంక్షించినయోధుడు.తెలంగాణకోసంతెలంగాణ ప్రజల హక్కులకోసం నిక్కి చ్చిగా పోరాడిన మహావ్యక్తి కాళోజి .నా" గొడవ"పేరుతోప్రజాసమస్యలను అద్భు తంగా ఆ విష్కరించరు.తమ జీ వితాంతం తెలం గాణ ప్రజల కోసం అంకితం చేసినమహానీయులు .తన భావాలనుతెలంగా ణ యాస లో సులు వు గా అర్థమ య్యే విధంగా చెప్పేవారు.తెలంగా ణ భాషఅణ చివేతకువ్యతిరే కంగా గళం మరియు కలంఎత్తి నారు.నిజాం రాజు యొక్క అరాచక పాలనకు వ్యతిరేకంగా ఎమాత్రంసంకోచించకుండా పోరాడారు. తెలంగాణ ఉద్య మం తో పాటు స్వతంత్ర ఉద్యమంలోకూడాపాల్గొన్నారు. కాళోజీ 1914 కర్ణాటక రాష్ట్రం బీజా పూర్జిల్లాలోనిరట్టి హల్లిలో జన్మించారు.పుట్టింది కర్ణాటక అయినా కన్నడ హిందీ, ఉర్దూ, మరాఠీ భాషలు కూ డా బాగా వచ్చేవి. బీజాపూరు నుంచి వచ్చి వరంగల్ జిల్లా లోని మడికొండ లోవచ్చిస్థిరపడ్డారు.ప్రజల యొక్క సమస్య లను తనబిగేయాల రూపంలో వర్ణించేవారు. ప్రాథమిక విద్య ను మడికొండలో పూర్తి చేసుకుని హైదరాబాద్లోని చౌమహాల్ పాఠశాలలో, సిటీకాలే జీహన్మకొండలో కాలేజీ విద్యానుపూర్తి చేసి 1939లో న్యాయ కళాశాలలోన్యాయశాస్త్రంలో పట్టా పొందారు. చదువుయొక్కప్రాధాన్య తగుర్తించిప్రతిగ్రామంలో ఒక లైబ్రరీ ఉండాలని కోరుకునేవారు.సత్యాగ్రహ ఉద్య మంలో పా ల్గొ నికేవలం25సంవత్సరాల వయసులో జైలు కు వెళ్లి వచ్చారు. ఈ కాలం లో మనం చూసే పొలిటి కల్ వ్యవస్థ పైఆ రోజు ల్లోనేరాశారు. బురుగులరామకృష్ణా రావు,పీవీ. నరసింహారావు వంటి వారితో కలిసి ఉద్యమం లోపాల్గొన్నారు. గణపతి ఉత్సవాలుజరిపారు.తెలంగాణ ప్రజల్లో చదు వు యొక్క ప్రా ముఖ్య తను వ్యాపింప చేయ డానికి ఆంధ్ర సారస్వత పరిషత్ ను స్థాపించిన ప్రము



ఖులలో ఒకరు. రజాకార్ల దౌర్జన్యానికి వ్యతిరేకంగామ హాసభలు పెట్టి ధైర్య సాహ సాలనుప్రదర్శి ంచారు.స్వరాజ్య సమరంలో ఉస్మానియా విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు వారిని నాగపూర్ యూనివర్సిటీ లో చేర్పించి ఆదుకున్నారు. 1972వ సంవత్సరంలో తామ్ర పత్ర పురస్కారము, 1992లో భారత దేశం లో రెండవఅత్యు న్నత పురస్కారం పద్మవిభూష ణ్ అవార్డునుపొందారు.1992 కాకతీ యయూనివర్సిటీ నుం చి గౌరవ డాక్టరేట్ పొందారు. కాలోజీ జులై 17 , 2001 వసంవ త్సరంలో తెలంగాణ లోని వరంగల్ జిల్లాలో తుది శ్వాసవిడి చారు.తెలంగాణప్రభుత్వం కాళోజిపై గౌరవతో అతని 100 వ పుట్టిన రోజు సందర్భంగా సెప్టెంబర్ 2014 నుంచి తెలంగాణ భాషా దినోత్సవంగాప్రకటి ంచింది.2015 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆయన జన్మ దినాన్ని నిర్వహిస్తుంది. కాళోజీ పేరు మీద వరంగల్లో ఉన్న ఆరోగ్యవిశ్వవిద్యాలయానికి తనిపేరుపెట్టింది.హనుమకొండలో కాళోజీ క్షేత్రం కూడా నిర్మించబోతున్నారు. పుట్టుక నిది చావు నీది బతకం తా దేశానిది అని దేశ భక్తిని చాటుకున్న వ్యక్తి. అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏఏ పాటి వాడో చూడుఎన్నుకుంటేవెలగ బెట్టడం కాదు ఇప్పటిదాకా ఏం చేశాడో చూడు. పెట్టుకొన్న టో పి కాదు పెట్టిన టోపీ చూడు అంటూ తన గొడవ ప్రజల కోసం అంటూప్రశ్నించిన భయంలేని కవి ప్రజా కవి కాళో జి. నాది బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష ఇత ర భాషలపై మోజుతో మాతృ భాషను విస్మరించే వారిని ధై ర్యంగా హెచ్చరిస్తారు. అందుకే ఆయన జయంతి తెలంగాణ భాషదినో త్సవంగా మారింది. ఏ భాష నీది ఏమి వేషము రా ఈ భాష ఈ వేషం ఎవరికోసం రా ఆంగ్ల మందును మాటల న గానే ఇంత కులుక కుల్కెద వెందుకురా, తెలుగువాడివై తెలుగు రాదనుచు సిగ్గు లేక ఇంకా చెప్పు ఎందుకురా అన్య భాషలు నేర్చి ఆంధ్రశీబురాదం చు సకిలించు ఆంధ్రుడా సావ వెందుకురా అంటూ తెలుగు భాష పైన మాండలిక భాష పైన ఉన్న ప్రేమను స్పష్టంగా వ్యక్తి కరించాడు. ఇట్లా అన్ని కోణాలలో ప్రపంచంలో జరుగు తు న్న గందరగోళాలన్నింటికీ గొడ వస్పందించింది.కవితల తూటాలు చిందించింది. అడ్డ మైన మురికినంత తన్నేసే జీవనది అతని గొడవ నా గొడవకు ప్రాప్తి అన్యాయాన్ని ఎదిరించినోడే నాకు ఆరాధ్యు డు అంటూ తన స్పష్టతను వివరించాడు. తన మరణంత రం కాకతీయ వైద్య కళాశా లకు తన దేహాన్ని దానంచేసి వేలాది మందికి ని స్వార్థ సేవ లో స్ఫూర్తిని నింపారు. ఆనాడే అవయవదానం పై ముందు చూపునుప్రదర్శించినప్రజాకవి. తెలంగాణ తొలిపొద్దు, ని త్యం ప్రసరించేభానుడు.అన్యాయం ఎక్కడ ఉంటే అక్కడగొడవ పడే కాళోజీకి ప్రశ్నించే గొంతు కలు ,అన్యాయన్ని ఎదిరిం చే వారు ఉన్న ప్పుడే నిజమైన నివాళి.సినిమా వీలనీల బాషా గా వ్యక్తీకరించబడ్డ మన తెలం గాణ తెలుగు ఈ రోజు తలెత్తు కొని గౌరవం పొందుతుంది దా నికి కారణం నిస్సందేహంగా కా ళోజీ కారణం ఈ సంత్సరం 2025 కాళోజి పురస్కారం ప్రము ఖ సాహితీ వేత్త కవి విమర్శకు రాలు, కార్టూనిస్టు వెల్లుట్ల రమాదేవి ఎంపిక చేసింది.ప్రజల కోసం రాసిన అక్షరం ఎప్పుడు చావదు

# అధికారుల చొరవతో బాల్య వివాహం నిలిపివేత

నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 16 (తెలంగాణ పత్రిక)

కుంటాల మండలంలోని ఓ గ్రామంలో 14 ఏళ్ల బాలికకు బాల్య వివాహం జరగనున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాలపై జిల్లా బాలల సంరక్షణ విభాగం, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు గురువారం గ్రామానికి చేరుకుని బాలిక కుటుంబ సభ్యులతో కౌన్సెలింగ్ నిర్వహించి బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల బాలికల శారీరక, మానసిక, విద్యా, ఆరోగ్యపరమైన అభివృద్ధిపై కలిగే ప్రతికూల ప్రభావాలు, అలాగే బాల్య వివాహ నిరోధక చట్టం-2006 ప్రకారం తీసుకునే చట్టపరమైన చర్యలపై కుటుంబ సభ్యులకు అధికారులు సమగ్రంగా అవగాహన కల్పించారు. అధికారుల సూచనలు, కౌన్సెలింగ్‌తో తమ తప్పును గ్రహించిన బాలిక తల్లిదండ్రులు, తమ కుమార్తెకు 18 సంవత్సరాలు పూర్తైన తర్వాత మాత్రమే వివాహం జరిపిస్తామని హామీ ఇస్తూ లిఖితపూర్వక స్వీయ ప్రకటన (సెల్ఫ్ డిక్లరేషన్)



అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తికాకముందు వివాహం జరపడం నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహాలను నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా సహకరించినా సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల అప్రమత్తతతోనే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి మురళి, సూపర్వైజర్ శ్రీజని, కౌన్సెలర్లు శైలజ, కరుణశ్రీ, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సోషల్ వర్కర్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలు



కామారెడ్డి , జులై 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 1వ వార్డ్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, 21వ వార్డ్ కౌన్సిలర్ తాటి లావణ్య ప్రసాద్, 14వ వార్డు కౌన్సిలర్ రాంశెట్టి హర్షితలు మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, అకౌంటెంట్ రాములు తీరుపై ఫిర్యాదు చేశారు.

**కమిషన్ తీసుకొని బిల్లులు రాస్తున్నారని ఆరోపణ..**

బిల్లుల చెల్లింపులో ప్రస్తుత కమిషనర్, అకౌంటెంట్ లు కమిషన్ తీసుకొని, పర్సెంటేజ్ వసూలు చేసి బిల్లులు పాస్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజిలెన్స్ ఆరోపణలు ఉన్న బిల్లులను కూడా అక్రమంగా రాస్తున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీలో ఇష్టానుసారంగా అధికారులు బిల్లులు అందిస్తున్నారని కౌన్సిలర్లు పేర్కొన్నారు.

**ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

ఈ మేరకు సీఎంఓ రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్, సీడీఎంఏ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్)లకు ఫిర్యాదు అందజేశారు.

**సమగ్ర విచారణ కోరిన కౌన్సిలర్లు**

శానిటేషన్, వాటర్ వర్క్స్, జనరల్ ఫండ్, 14వ, 15వ ఫైనాన్స్, స్పెషల్ డెవలప్మెంట్ బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.

## సర్ అంశంపై మండల అధ్యక్షులతో సమీక్ష నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే



కామారెడ్డి , జులై 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల అధ్యక్షులతో సర్ సర్వేపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. వారికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారం ను ప్రతి ఓటరితో నింపించి, పాత ఓటరు వివరాలు లేదా 2002 ఓటరు జాబితా ఆధారంగా వివరాలను సక్రమంగా అప్‌డేట్ చేయాలని సూచించారు. జుక్కల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రతి అర్హుడి సర్ ఫారాన్ని పూర్తిచేయాలని అధికారులకు, సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఇప్పటివరకు జుక్కల్ నియోజకవర్గంలో 70--80 శాతం ఎన్యూమరేషన్ ఫారాల ప్రక్రియ పూర్తయిందని, ఈ కార్యక్రమంలో కృషి చేస్తున్న బి ఎల్ ఓలు, సిబ్బందికి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వర్షం కోసం విద్యార్థుల అద్భుత ప్రదర్శన

తానూర్:జూలై 16: (తెలంగాణ పత్రిక):





మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ గురువారం వినూత్నంగా వరుణ దేవునికి ప్రార్థనలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా వర్షాలు కురవకపోవడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో విద్యార్థులు వరుణ యాగం తరహాలో ప్రార్థనలు చేశారు. పాటలు, భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలతో వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నించిన విద్యార్థులు, “వరుణ దేవుడా.. కరుణ చూపించు” అంటూ ఆకాశం వైపు చేతులు జోడించి ప్రార్థించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతుల కష్టాలు తొలగి పాడి పంటలు పుష్కలంగా పండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## నేడు పొన్నాలపల్లెకు బండి సంజయ్ రాక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 16



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాలపల్లె గ్రామానికి కేంద్ర సహాయ మంత్రి స్థానిక పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ రానున్నారు ఉదయం 11 గంటలకు పొన్నాలపల్లె గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులు 20 లక్షలు కలెక్టర్ నిధులు 5 లక్షలు అదనంగా నాలుగు లక్షలు కలుపుకొని నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవంతో పాటు ఎంజిఎన్ఆర్,ఇజిఎస్ నిధుల ద్వారా 10 లక్షలతో అంతర్గత సిసి రోడ్డు మురికి కాలువ నిర్మాణంకు శంకుస్థాపన చేస్తారని జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మండల అధ్యక్షులు కోడె రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు

## భారత రైల్వేలో నవశకం..

భారతీయ రైల్వే చరిత్రలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్టమొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై 17న ప్రారంభించనున్నారు. హర్యానాలోని 89 కిలోమీటర్ల జింద్-సోనిపట్ మార్గంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ రైలు సేవలు అందుబాటులోకి రానున్నాయి. పర్యావరణ హిత రవాణా దిశగా భారత రైల్వే వేసిన ఈ అడుగు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ హైడ్రోజన్ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) అభివృద్ధి చేసింది. డీజిల్ ఇంజిన్‌తో నడిచే డెమూ రైలును ఆధునికీకరించి, ఇందులో 1,200 కిలోవాట్ల సామర్థ్యం గల హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సిస్టమ్‌ను అమర్చారు. ఈ సాంకేతికతలో హైడ్రోజన్, ఆక్సిజన్ కలయికతో విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. కేవలం నీటి ఆవిరి మాత్రమే వ్యర్థంగా వెలువడటం వల్ల పర్యావరణ కాలుష్యానికి తావు ఉండదు. పది కోచ్‌లు కలిగిన ఈ రైలు గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. ఇందులో సుమారు 2,600 మంది ప్రయాణించే వీలుంది. టికెట్ ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో ఉండేలా రూ. 5 నుంచి రూ. 25 మధ్య నిర్ణయించారు. జింద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక హైడ్రోజన్ ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా ఇంధనాన్ని సరఫరా చేస్తారు. ఇప్పటికే అన్ని రకాల భద్రతా పరీక్షలను పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి కొంత దూరం ప్రయాణించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే, దేశవ్యాప్తంగా మరో 35 హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెట్టాలని రైల్వే శాఖ యోచిస్తోంది.

# వాన దేవుడు కరుణించవా అంటూ రైతన్నల కన్నీరు

**-చినుకమ్మ ఒక్కసారి వచ్చిపోవమ్మా వర్షాల కోసం రైతన్న ఎదురుచూపులు**

కామారెడ్డి , జులై 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా లోని వివిధ మండలాల గ్రామాలలో వర్షం కోసం రైతులు ఎదురు చూడక తప్పడం లేదు ఎదురుచూస్తున్నారు రైతులు వర్ష ప్రభావ పరిస్థితులు కారణంగా రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తొలకరిని నమ్మి విత్తనాలు వేసిన సరైన సమయానికి వానలు పడక పంటలు ఎండు ముఖం పట్టాయి. వర్షాలు కురుస్తాయని ఆశతో విత్తనాలు నాటిన వరి. పత్తి. మొక్క జొన్న. రైతులు వరుణుడి మొఖం చాటేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం కోసం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ వానకాలం ఆలస్యంతో రుతుపవనాలు రావడంతో అక్కడక్కడ వర్షాలు కురిసాయి. దుక్కి దున్ని. పంటలు వేశారు. మొక్కజొన్న. వరి.పత్తి విత్తనం నాటి నుండి నేటి వరకు వర్షాలు కురువకపోవడంతో విత్తనాలు. బుడ్డిపోతున్నాయి విత్తనాలు మొలకెత్తేదానుకు నాన తంటాలు పడుతున్నారు. విత్తనాల సాగు కోసం అప్పు తెచ్చి పంట సాగు చేస్తే వర్షం పడక రైతన్న ఆకాశం వైపు చూస్తున్నాడు. అమలుకెత్తిన విత్తనాల ప్రాణం



వర్షపు చినుకులతో చిగురించాలని. ఆశగా వాన దేవుడా కరుణించవా అంటూ. గ్రామాలలో గ్రామా దేవతలకు జలాభిషేకం చేయాలని కొన్ని గ్రామాలలో నిర్ణయించుకున్నారు రైతులందరూ ఆకాశం వైపు చూసి వానమ్మ వానమ్మ ఒక్కసారి రావమ్మా అంటూ కంటపడిన దేవుళ్లను మొక్కుతున్నారు. రైతుల మొరను విని వానదేవుడు కరుణించవా అంటూ రైతులు ఆవేదనకు గురవుతున్నారు. చినకమ్మ ఒక్కసారి వచ్చిపోవమా వర్షాల కోసం రైతన్న ఎదురుచూపులు. వరుణుడు కరుణ లేక ఆందోళనలో అన్నదాతలు. వానల కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు. నీళ్ల లేక వరినాట్లు ఎండిపోతున్నాయని రైతన్నలు ఆవేదనకు గురవుతున్నారు వానకాలం మొదలై రెండు నెలలు దాటింది అయినా వరుణుడు కరుణించడం లేదు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సరపడా వానలు కురవడం లేదు. ఈపాటికి సాగు పనులతో కళకళలాడాల్సిన పంట పొలాలు బోసిపోతున్నాయి. భానుడు ప్రతిపనికి ఎండుతున్న మొక్కజొన్న పంట. మొలికెత్తి తగిన తేమ మొలకెత్తిన పంట ఎండవేడికి వాడిపోతుంది. మళ్లీ విత్తనాలు వేసే పరిస్థితి వస్తుందేమో అని రైతులు భయపడుతున్నారు. వర్షం పైనే ఆధారపడి రైతన్నలు ఆకాశం వైపు చూస్తున్నారు చినుకమ్మ ఓ చినుకమ్మ ఒక్కసారి రావమ్మా అంటూ పాట రూపంలో వాన దేవుని పిలుస్తున్నారు. కొన్ని గ్రామాలలో గ్రామ దేవతలకు జలాభిషేకాలు ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

**-పెండింగ్ అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరించాలి**
**-రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 16 (తెలంగాణ పత్రిక)

ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి అర్హుడికి చేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలు, అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి ముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటాలకు చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, కమిషన్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతి, అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు, ఛార్జిషీట్ల దాఖలు, బాధితులకు పరిహారం చెల్లింపు తదితర అంశాలపై శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వివరాలు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం, కులాంతర వివాహాల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద జాబ్‌కార్డుదారులకు కల్పిస్తున్న ఉపాధి వంటి



అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఆలస్యం లేకుండా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేసి బాధితులకు పరిహారం సకాలంలో అందేలా చూడాలని సూచించారు. ప్రతి నెల చివరి వారంలో మండల స్థాయిలో సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి తగిన పని దినాలు కల్పించాలని, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన అభివృద్ధి నిధులు ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే ముఖ్యమంత్రితో మాట్లాడి విడుదలయ్యేలా కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ కామన్ మెనూ అమలు చేస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం, కులాంతర వివాహాల ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 4,306 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎస్సీ, ఎస్టీ కూలీలకు ఉపాధి కల్పనలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందన్నారు. బ్యాంకుల ద్వారా 199 ద్విచక్ర, త్రిచక్ర విద్యుత్ వాహనాలను ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అందించినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోందని, వివిధ దశల్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 60 సంవత్సరాలు పూర్తి చేసిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**-ఆగస్టు 15 నుంచి ఒంటరి మహిళలకు నూతన పింఛన్ల మంజూరు.**
**-మంత్రి సీతక్క**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 16:

ఏజెన్సీ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని, ఆగస్టు 15వ తేదీ నుంచి ఒంటరి మహిళలకు నూతన పెన్షన్ లను అందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఏటూరు నాగారం ఐటిడిఏ కార్యాలయంలో గురువారం కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరు నాగారం ఏజెన్సీ మండలాలకు సంబంధించిన వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, దరఖాస్తుల స్థితిగతులపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ పథకాల పంపిణీ, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితిగతులను సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకుని అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల అవసరాలు, ప్రజల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహం అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల వారీగా పేదవారి జాబితాలను సిద్ధం చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఒంటరి మహిళలకు నూతన పింఛన్లను అందించడం జరుగుతుందని, అర్హుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు మరణించినట్లయితే వారి పేర్లను వెంటనే జాబితా నుంచి తొలగించి పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు అందుబాటులో లేని కారణంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని కోరారు. ఏజెన్సీ గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రజలు గ్రామాల్లో ఉన్న సమయాల్లోనే వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ఆరోగ్య సేవలు అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ఆహారం, భద్రతతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంట మార్పిడిపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందుల విక్రయాలను కట్టడి చేస్తూ యూరియా సరఫరా సక్రమంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించడం హర్షణీయమైన విషయమని మంత్రి పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు స్థానికంగా లభించే వనరులను వినియోగించుకుని వినూత్న జీవనోపాధి అవకాశాలను సృష్టించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143